


## మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం

మున్సిపాలిటీగా మారనున్న మునుగోడు నియోజకవర్గ కేంద్రం


ఒకే చోట అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు

ఒకే చోట విద్యాసంస్థలు,ఒకే చోట ఇంటిగ్రేటెడ్ మార్కెట్

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

16వ పేజీలో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 07, అక్టోబర్ 2024 16 పేజీలు




జిల్లాలో 206 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు

జిల్లాలో 4.72 లక్షల ఎకరాల్లో వరి సాగు

వరి దిగుబడి అంచనా వేసిన అధికారులు

ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు

# ధాన్యం కొనుగోలుకు.. చర్యలు

2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట :

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. నెల రోజులు ముందుగానే పక్కా ప్రణాళికతో కార్యాచరణ రూపొందించి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులు ఎక్కడ ఇబ్బందిపడకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. అధికారులతో సమావేశము నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌పలు సూచనలు చేశారు. 20 రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో 4,72,934 ఎకరాలలో వరి పంట సాగుచేశారు. 3,79,746 ఎకరాలలో సన్న రకం వడ్లు, 93,188 ఎకరాలలో దొడ్డు రకం దాన్యం పండిస్తున్నారు. జిల్లాలో



2 లో..

# ఆశలు నిరాశలే

-అన్నదాతల దరిచేరని రైతు భరోసా

-సీజన్ ముగిసిన కదలని భరోసా ఫైల్

గుండాల ప్రభాతవార్త:

అదునుదాటి సీజన్ ముగిసిన రైతు భరోసాపై కదలిక లేకుండా పోవడంతో అన్నదాతల ఆశలు అడియాసలుగానే మగిలాయి.

పంటలు చేతికి వస్తున్న రైతుల చేతిలో పెట్టుబడికి ఇవ్వాల్సిన భరోసా నిధులపై ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన కరవడంతో దొరికేనాయన చోటల్లా అప్పులు చేసి వ్యవసాయాన్ని ముందుకు కదిలించారు. గత మూడు రోజుల క్రితం వానాకాలం సీజన్ ముగిసినప్పటికీ ప్రభుత్వ ఇస్తారన్న రైతు భరోసా నిధులను విడుదల చేయకపోతుండడంతో వ్యవసాయ రైతంగం నుంచి సర్వత్రా విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి. వాస్తవంగా గత ప్రభుత్వం సేజానికి ముందే ఎకరాకు 5000 చొప్పున రైతుల పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎంత భూమి అయితే ఉంటుందో అంతే మొత్తంలో రైతుల ఖాతాల్లో

# రెచ్చిపోతున్న.. భూ బకాసురులు



## మాటిగేజీ స్థలాన్ని మింగేస్తున్న రియల్టర్‌లు

భువనగిరి, ప్రభాతవార్త :

నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ భూ బకాసురులు యాదాద్రి జిల్లాలో రెచ్చిపోతున్న వాతావరణం కనిపిస్తుంది. చట్టంలోని నిబందనల లొసుగులను అడ్డం పెట్టుకుని వ్యవసాయ భూములను కొనుగోళ్లు చేస్తూ ఫాంల్యాండ్ ముసుగులో అమాయక ప్రజలకు గజాలుగా ఫ్లాట్‌లను అమ్ముతూ దర్జాగా తహసిల్దార్ కార్యాలయాల్లో గుంటల్లో రిజిస్ట్రేషన్ పర్వాలను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి జారీ చేసిన మెమో నెంబర్ 2461 ప్రకారం 2000 స్క్వేర్ మీటర్‌లు, లేదా 20 కుంటల భూమిలోపు కలిగితే పట్టాలు మార్పిడి చేయవద్దంటూ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి యాదాద్రి జిల్లాలో యద్ధేశ్చగా కొన్ని మండలాల్లో పట్టాల మార్పిడి కొనసాగుతోంది.

2 లో..



నో రూల్స్, కాసులిస్తే ఎలాంటి భూమినైనా రిజిష్ట్రేసేషన్ చేస్తాం

ఆక్రమణకు గురవుతున్న చెరువు, కుంట శిఖం భూములు

గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి

## సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు...!

16లో...

### - ఏకంగా రూ.100కు చేరువలో..!!

ప్రభాతవార్త - నల్లగొండ:

అకాల వర్షాల వలన మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంట ుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది.



## సాయి నాధుడిని దర్శించుకున సినీ హీరో శ్రీకాంత్, తరుణ్

8వ పేజీలో...

# రెచ్చిపోతున్న భూబకాసురులు

(మొదటి పేజీ తరువాయి..)

ఫలితంగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయానికి గండి కొట్టడంతో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల కన్నుసన్నల్లో అమ్యామ్యాలు ఇచ్చుకుంటూ అక్రమ లే అవుట్‌లను చేసిన ఫ్లాట్‌ల భూములకు పట్టాల మార్పిడి చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా యాదగిరిగుట్ట బొమ్మలరామారం, ఆలేరు, తుర్కపల్లి, ఆత్మకూరు(ఎం), మోత్కూరు తదితర మండలాల్లో ఫామ్ ల్యాండ్స్ నిర్వహణలో భాగంగా కొనుగోలు చేసిన భూములను గుంటలుగా పట్టాల మార్పిడి చేస్తున్నారు. ధరణి పోర్టల్ ద్వారా పట్టాల మార్పిడి జరిగినా కొద్ది రోజుల వ్యవధిలోనే సదరు గుంట భూమిని వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూములుగా మార్చుకుని నాలా అనుమతి పత్రాలతో నేరుగా సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో ప్లాట్‌లను హద్దులుగా నిర్ణయించుకుని దర్జాగా నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌ల పర్వాలను కొనసాగిస్తున్నారు. ఇదే విషయంపై జిల్లా వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన సంఘటనలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... 2006 నుంచి 2020 మధ్యకాలంలో గ్రామపంచాయతీ స్థాయిలోనే అనుమతులు పొంది ప్రభుత్వానికి నయాపైసా ఆదాయం చెల్లించకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌లలో అమాయక ప్రజల నుంచి క్రయ విక్రయాల పేరిట రియాల్టర్‌లు లక్షల రూపాయలు దండుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో అనధికారిక వెంచర్‌లను అడ్డగోలుగా నిర్వహించడమే కాకుండా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు చెరువు,కుంట శిఖం భూములను కబ్జా చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు గండి కొడుతున్నారని సంబంధిత అధికారులు ఫిర్యాదులు వెళ్ళిన అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోయిన నాధుడే కరువవ్వడంతో అనేక ఆరోపణలకు తావిస్తున్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ కేంద్రానికి కూతవేటు దూరంలోనే పెద్దచెరువు పెద్ద ఎత్తున రియలేస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని దర్జాగా వెంచర్లు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై ఏకంగా ఇరిగేషన్ శాఖ అధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్ళిన సంబంధిత అక్రమార్కులపై కొరడా జులిపించిన దాఖలాలు లేకపోలేదు. రాయగిరి సమీపంలోనే ఊరచెరువుతో పాఉట రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం ఊర చెరువు సుమారు 20 ఎకరాలలను కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఆక్రమణకు పాల్పడ్డారన్న ఆరోపణలు లేకపోలేదు. చౌట్‌ప్పల్ మండలంలో ఉన్న చెరువు సైతం ఆక్రమణకు గురైంది. జిల్లా పరిధిలోని మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండల కేంద్రాల్లోని చెరువు, కుంట శిఆక్రమణకు గురైసంబంధిత అధికారులు వాటిని కాపాడడానికి హద్దు రాళ్ళను నిర్మించలేకపోలేకపోతున్నారు. కాగా ప్రభుత్వం ఒకవైపు చెరువు, కుంట శిఖం భూములను ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన దేశాలు జారీ చేస్తున్నా పట్టించుకోని అధికారులు నిబంధనలకు విరుద్ధంగాఎవ్‌టీఎఫ సమీపంలో ఉన్న బఫర్‌జోన్ భూములకే రెవెన్యూ అధికారులు నాలా రిజిస్ట్రేషన్‌లు చేస్తుండడం గమనార్హం. యాదాద్రి భువనగిరి జిల్లా రాజధీని సమీంలో ఉండడంతో జాతీయ రహదారులు, ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉండడంతో రియలేస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంత రియలేస్టేట్ వ్యాపారులు కన్నేసారు. ఫలితంగా ఇన్నాళ్లు పట్టణాలకే పరిమితైన రియలేస్టేట్ వ్యాపారం ఇప్పులు పల్లెలో శరవేగంగా విస్తరిస్తుంది. ప్రధానంగా ఆలేరు, మోటకొండూర్, యాదగిరిగుట్ట, ఒమ్మలరామారం ,భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ ఆత్మకూరు(ఎం), మోత్కూరు తదితర మండలలోఅనధికారిక వెంచర్లను నిర్వహించడంతో కాకుండా నిబంధనలను తుంగతో అడ్డగోలుగా అమ్ముతున్నారు. గజాలు పోయి కుంటలుగా నడుస్తూ అమాయక ప్రజలకు అంటగడుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. యాదగిరిగుట్ట మండలంలో ఏకంగా 132 అనుమతులు లేని వెంచర్లు కొనసాగుతున్నట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాప్పటికి అదే మండలంలో సుమారుగా 333 అనుమతి పొందిన వెంచర్లను కొనసాగుతున్న అధకారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. అనుమతులు పొంది వెంచర్ల నిర్వహించే భూముల్లో సామాజకి అవసరాల నిమిత్తం 10 శాతం భూమునలు సైతం భూబకాసురు సైతం మింగేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. పుట్టకొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లపై కొరడా జలిపించి సామాజిక అవసరాల నిమిత్తం అనుమతి పొందిన వెంచర్లలో మాయమైపోతున్న 10 శాతం భూములను కాపాడడానికి క్షేత్రస్థాయిలోకి వెళ్ళాల్సిన సంబంధిత అధికారులు కార్యాలయంను దాటి అడుగులు పెట్టలేకపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆదాయాన్నిగండి కొడుతూ చెరువు,కుంట శిఖం భూములను ఆక్రమింఉకుంటున్న అకమార్కులపై ఏ మేరకు కొరడా జలిపించి ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఏ మేరకు కళ్ళెం వేస్తారో వేచి చూడాల్సిందే.

# ధాన్యం కొనుగోలుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఆధ్వర్యంలో 129, మెప్మా ఆధ్వర్యంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా 206 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. అక్టోబర్ 15 లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 10.22 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి అంచనా వేశారు. మార్కెట్కు 3.70 మెట్రిక్ టన్నుల ధాన్యము రానున్నట్లు అంచనాలు రూపొందించారు. 92,55,600 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నందున రెండు రకాల కొనుగోలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 4,72,934 ఎకరాల్లో వరి సాగు చేశారు. బోరుబావుల కింద మొదటగా వరి సాగు చేసారు. మూసి ఆయకుట్టు, సాగర్ ఎడమ కాలువ పరిధిలో విడతల వారీగా వరి సాగు చేసిన సంగతి తెలిసిందే. వచ్చే జనవరి వరకు రైతుల నుంచి ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబర్లో కొంత ధాన్యాన్ని నవంబర్, డిసెంబర్లో మరికొంత ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేలా ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించారు. పంట దిగుబడిని అంచనా వేసినందుకు అనుగుణంగా ధాన్యాన్ని మూడు నెలల పాటు కొనుగోలు చేయనున్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో పైకము జయ చేయనున్నారు. బోనస్ ఇస్తామని ప్రభుత్వము ప్రకటించడంతో అధిక శాతం మంది రైతులు సన్న రకం వరి సాగు చేశారు. 8.18 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, 2.04 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. సన్నరకం దొడ్డురకం ధాన్యాన్ని ఏఏ ప్రాంతాల్లో కొనుగోలు చేస్తారు స్పష్టత రావలసి ఉంది. ఈ సారి సాగు విస్తీర్ణం పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే అధికారులు 1005 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సుమారు 40% కేంద్రాల ఏర్పాటుకు స్థలాల కొరత ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సారి అధిక వర్షాల నమోదుతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 10.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము దిగుబడి వస్తుందని అంచనా వేశారు. సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సన్న, దొడ్డు రకం ధాన్యం 15.6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు. ధాన్యం కొనుగోలు స్థలాల కొరత ఏర్పడితే ప్రైవేట్ స్థలాలను అద్దెకు తీసుకొని ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నల్గొండ జిల్లాలో 375, యాదాద్రి భువనగిరి జిల్లాలో 290 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. మరో 20రోజుల్లో ధాన్యం చేతికి రానున్నందున ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు జరిపేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు అధికారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు ఇస్తున్నారు.

# మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం

**మునుగోడు, 6అక్టోబర్, ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మునుగోడు మండల కేంద్రంలో పలు ప్రదేశాలను మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఆర్టీసి బస్టాండ్, దానిముందే ఉన్న అంగడి ప్రదేశం, పోలీస్ స్టేషన్ భవనం, ఎస్సీ బాలుర వసతి గృహం ఒకే చోట అన్ని ఎడ్యుకేషన్ ఇన్సిటిట్యూషన్స్ ఉండేలా వాటికి అవసరమయ్యే స్థలం అన్నింటిని కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేవిదంగా మార్పులు చేయాలని ,వెజ్ నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ఒకే ప్రదేశంలో ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు జరగాలన్నారు. డిగ్రీ ,ఇంటర్, పాలిటెక్నిక్ వంటి కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసుకోవాలని తన ఆలోచనలను మండల నాయకులకు వివరించారు. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మునుగోడు పట్టణాన్ని భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామని ,అందులో భాగంగానే మునుగోడు నియోజకవరనగ కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేయడానికి కావల్సిన ప్రపోజల్స్‌ను త్వరలో తెప్పించుకుని ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మునుగోడు నియోజకవర్గాన్ని భవిషత్తు తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలనే తన విజన్‌ను మునుగోడు మండల ముఖ్య నాయకులకు వివరించడంతో ఎమ్మెల్యే చిత్తశుద్ధికి మునుగోడు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మాజి ఎంపిపి కర్నాటి స్వామి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాలకూరి యాదయ్య, మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పందుల భాస్కర్, పాల్వాయి జితేందర్‌రెడ్డి, మేకల ప్రమోద్‌రెడ్డి, ఆరేళ్ల సైదులు, ముచ్చపోతుల శ్రీను, ఎండి అన్వర్, దుబ్బ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు నిరాశలే

(మొదటి పేజీ తరువాయి..)

నిధులను జమ చేస్తూ వస్తుంది. గత 11 విడతలగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 లక్షల మంది రైతులకు సుమారుగా రూ.1300 కోట్లను రైతుబంధు నిధుల కింద రైతుల ఖాతాలో జమ చేసింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రైతుబంధు స్థానంలో రైతు భరోసా స్కీం కింద ఎకరాకు రూ.5వేల నుంచి రూ.7500 పెంచడంతోపాటు సేద్యానికి కావలసిన పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తామన్న ఇచ్చినా ఆమె ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోతున్న రైతు భరోసాపై నేటికి స్పష్టతనివ్వకపోవడంతో రైతుల నుంచి తీవ్ర అసంతృప్తులు వ్యక్తం అవుతున్నాయి. కాగా గత మూడు రోజుల కింద వానకాలం సీజన్ ముగిసి పంటలు ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్న రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియలో ఎటువంటి చలనం కనిపించడం లేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన 2018 వాన కాలం నుంచి ప్రారంభమైన రైతుబంధు నిధుల పంపిణీ కార్యక్రమం ఇప్పటివరకు జిల్లాలో 12 విడతలుగా రైతుల ఖాతాలో జమ అయ్యాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 వానకాలం నుంచి 2023 యాసంగి వంటకాల వరకు సుమారుగా 24,63,231 మంది రైతులకు గాను సుమారుగా రూ.3097 కోట్లు రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ అయినట్టు సమాచారం 2018 వానాకాలంలో 17,08,090 మంది రైతులకు గాను రూ.204.83 కోట్లు, 2018 యాసంగి పంట కాలంలో 16,03,289 మంది రైతులకు గాను రూ.198.87 కోట్లు, 2019 వానకాలంలో 17,02,242 మంది రైతులకు గాను రూ.216.93కోట్లు, 2019 యాసంగి పంట కాలంలో 13,09,191 మంది రైతులకు గాను రూ.153.85 కోట్లు, 2020 వానకాలం పంట కాలంలో 20,03,516 మంది రైతులకు గాను రూ.285.45 కోట్లు, 2020 యాసంగి పంట కాలంలో 20,09,662 మంది రైతులు గాను రూ.289 కోట్లు, 2021 వానకాలం పంట కాలములో 21,04,671 మంది రైతులకు గాను రూ.287.న88 కోట్లు, 2021 యాసంగి పంట కాలములో 22,05,212 మంది రైతులకు గాను రూ.291.7కోట్లు, 2022 వానాకలం వంటకాలములో 23,03,782 మంది రైతులకు గాను రూ.293.33 కోట్లు, 287.50 కోట్లు, 2022 యాసంగి పంట కాలంలో 22,09,938 మంది రైతులకు గాను రూ.287.50 కోట్లు, 2023 వానకాలం పంట కాలంలో 24,04,982 మంది రైతులకు గాను రూ.294.41 కోట్లు, 2023 యాసంగి పంట కాలంలో 24,08,246 మంది రైతులకు గాను రూ.293.68 కోట్ల చొప్పున రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు జమ అయ్యాయి.

ఇదిలా ఉండగా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పరిమితిని పెంచడంతో పాటు సకాలంలో నిధులను రైతు భరోసా పరిమితిని పెంచడంతోపాటు సకాలంలో నిధులను రైతు ఖాతాలో జమ చేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయడంతో నిత్యం అనేక మంది రైతులు ప్రభుత్వ ప్రకటన కోసం నిరీక్షణలు చేస్తున్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో 25 అంశాలతో రైతుల నుంచి రైతు భరోసా నిధులు ఎన్ని ఎకరాల వరకు వేయాలో జూన్ 29 నుంచి జూలై 4 వరకు అభిప్రాయ సేకరణ చేశారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 11 సహకార కేంద్రాల పరిధిలో 8965 మంది రైతులు నుంచి అభిప్రాయ సేకరణ అధికారులు సేకరించారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార కేంద్రాల పరిధిలో సుమారుగా 2376 మంది రైతుల నుంచి బ్యాంకు సిబ్బంది అభిప్రాయ సేకరణ చేశారు.

జూలై 2న భరోసా అమలు విధివిధానాలపై డిప్యూటీ సీఎం అధ్యక్షతన సబ్ కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ కమిటీ ఏర్పాటై ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న నేటికి కార్యరూపం దాల్చకపోతుండడంతో రైతు భరోసా నిధుల కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను దసరాలోపు రైతుల ఖాతాలో జమ జరిగేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

# కుక్కను తప్పించబోయి మృత్యుఒడికి



### అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన లారీ

### ప్రమాదంలో గుండెపోటుతో డ్రైవర్ నర్సింహా మృతి



**బీబీనగర్, అక్టోబర్ 6 పభాతవార్త** ఇసుక లోడుతో హైద్రాబాద్‌కు వెళ్తున్న లారీ డ్రైవర్ అడ్డుగా వచ్చిన కుక్కలను తప్పించబోయి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన లారీ డ్రైవర్ నర్సింహా భయంతో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం రెడ్డినాయక్ తండాకు చెందిన ధరావత్ నర్సింహా(38) ఆదివారం తెల్లవారు జామున వరంగల్ నుంచి ఇసుక లోడుతో లారీని హైద్రాబాద్‌కు తీసుకుని వెళ్తున్నాడు. మార్గ మధ్యలో బీబీనగర్ మండల కేంరదంలోని పెద్ద చెరువు సమీపానికి చేరుకునే సరికి క్కు అడ్డుగా రావడంతో లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ నరిసంహాకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన హైవే అధికారులు అంబులెన్స్ వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించేలోపే పరిస్థితి విషమించి మృతి చెందినుట్ల మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

### భక్తులకు అన్నదానం చేసిన గోళి ప్రణిత పింగల్‌రెడ్డి



**బీబీనగర్, అక్టోబర్ 6 పభాతవార్త** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో బీబీనగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



మాజీ జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి సునిత, నాయకులు పంజాల పెంటయ్య, కాసుల సత్యనారాయణగౌడ్, బెండ ప్రవీణ్, టంటం రఘు, శివకుమార్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, పింగల్ అన్న సేవాద్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, సేవాదళ్ సభ్యులు తుమ్మల నరసింహారెడ్డి, హోళియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహాంగీర్, ఆంజనేయులు, దాచెపల్లి సంతోష్, ఆవుల శ్రీను, రొడ్డ శ్రీనివాస్, పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పల శ్రీధర్, పృధ్వీ, శివకుమార్, దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదిరతులు పాల్గొన్నారు.

## భరత్‌నగర్ దుర్గామాత మండపం వద్ద అన్నదానం

**చౌటుప్పల్, అక్టోబర్ 6 పభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ వేడుకల్లో భాగాంగా ఆదివారం లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్ పాల్గొని అన్నదానంను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులున్నారు.

## మైసమ్మ ఆలయంలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్, అక్టోబర్ 6 పభాతవార్త**



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.మోహన్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది సత్తిరెడ్డి తదితరులున్నారు.

## రూ.45 లక్షలతో దుర్గామాత మండపం అంకరణ

**చౌటుప్పల్, అక్టోబర్ 6 పభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆదివారం ధనలక్ష్మీ అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం భక్తులు అమ్మవారిని, మండపాన్ని సుమారు రూ.45 లక్షల విలువచేసే రూ.500, రూ.200ల నోట్లతో అలంకరణ చేశారు. కరెన్సీ నోట్ల అలంకరణతో దర్శనమివ్వడంతో ఒక్క సారిగా భక్తులు తండోప తండాలుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. కాగా సాయంత్రం ఒక్క సారిగా వర్షం రావడంతో కరెన్సీ నోట్లు తడిసిపోవడంతో తీసివేసినట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా తెలిపారు.



## నేరాలు-దారుణాలు

# ప్రైవేట్ బస్సు బోల్తా

### -భారీ కేడ్లను తప్పించబోయి ప్రమాదం

### -20మందికి తీవ్ర గాయాలు

### -ఇద్దరు పరిస్థితి విషమం



**నల్లగొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** బారికేడ్లను తప్పించబోయి ఒక ప్రైవేట్ బస్సు బోల్తా పడిన ఘటన శనివారం అర్ధరాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 20మందికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాలోకి వెళ్లితే నల్లగొండ పట్టణంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత మర్రిగూడ బైపాస్ హైదరాబాద్ రోడ్డు చంద్రగిరి విల్లాస్ కాలనీకి వెళ్లే దారి వద్ద వేగంగా దూసుకొచ్చిన ఆరెంజ్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు అదుపుతప్పి, పల్టీలు కొట్టి బోల్తా పడిపోయింది. దీంతో 20మంది గాయపడ్డారు. వెంటనే సమాచారం అందు కున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తర లించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఆరెంజ్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తూ మర్రిగూడ బైపాస్ వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో రోడ్డుపై అడ్డంగా పెట్టిన బారికేడ్లను తప్పించబోయి బస్సు పల్టీ కొట్టిందన్నారు. ప్రమాదం సమయంలో బస్సులో 40మంది ప్రయాణికులున్నారని తెలిపారు. వారంతా గాఢ నిద్రలో ఉండగా బస్సు పల్టీకొట్టిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

## తల్లి కూతురు అదృశ్యం

***నల్లగొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త:***

కుటుంబ పరమైన గొడవలతో తల్లి కూతుళ్ల అదృశ్యమైన సంఘటన ఆదివారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శనివారం ఇందిరానగర్, హైదర్‌ఖాన్ గూడకు చెందిన కత్తుల సుధ భర్త ప్రసాద్ ఆమె భర్త ప్రసాద్ 38 సంవత్సరాలు, కుటుంబ పరమైన విషయంలో గొడవలు పెట్టుకొని తన కూతురు కావ్య 9 సంవత్సరాలు నమి తీసుకొంని ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. సదరు కత్తుల సుధ మానసిక పరమైన వ్యాధితో బాధపడుతుంది. ఆదివారం సుధ అత్త కత్తుల ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఆచూకి తెలిసిన వారు ఏ రాజశేఖర్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 8712670141, ఎన్.సందీప్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ 8712577224 నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

***మోతె,6అక్టోబర్,ప్రభాతవార్త:***

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యలమారెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి(53) తన ఇంటివద్ద పనులు చేస్తుండగా గుండెపోటుతో కుప్పకూలి పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా ,అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు.విజయపాల్‌రెడ్డి మృతిపట్ల రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ,గ్రామశాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు కొప్పిరాజు సతీష్‌బాబు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## రేపాలలో నామవరం గ్రామ ఆంబోతు మృతి

*మునగాల ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రేపాల గ్రామంలో ఆంబోతు మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రేపాల గ్రామానికి చెందిన సంగేపు నరసింహారావు కుటుంబ సభ్యులకు చెందిన ఇంటి స్థలం ఆవరణలో గత ఆరు నెలలుగా మోతె మండలం నామారం గ్రామానికి చెందిన ఊరి ఆంబోతు వచ్చి, ప్రతిరోజు ఆంబోతు గ్రామంలో సంచరిస్తూ ఆ స్థలం నందు ఆవాసాన్ని ఏర్పాటు చేసుకొని ఉంటున్నదని గ్రామస్తులు తెలిపారు. దీనిలో భాగంగా ఆంబోతు కొంత అనారోగ్యానికి గురై ఆదివారం మరణించి పడి ఉండగా అటువైపుగా వెళుతున్న గ్రామస్తులు చూసి రేపాల గ్రామానికి చెందిన స్థల యజమానులకు సమాచారం అందించారు. స్థలం యజమానులు హుటాహుటిన ఆంబోతు మృతి చెందిన ప్రదేశానికి చేరుకొని ఆంబోతుకు పూలమాల, పసుపు, కుంకుమలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం గ్రామస్తులు సైతం పెద్ద ఎత్తున ఆంబోతు మృతి ప్రదేశానికి చేరుకొని ఆంబోతుకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం గ్రామ పెద్దలు నామవరం గ్రామానికి చెందిన పెద్దలకు ఆంబోతు మృతి సమాచారం అందించగా వారు మా ఊరి ఆంబోతుని మేమే తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించుకుంటామని తెలియజేసినట్లు రేపాల గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో సంచరించే నోరులేని మూగజీవి ఆంబోతు మృతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆంబోతుని చూసి కంటతడి పెట్టారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

*కోదాడ ప్రభాతవార్త:*

వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని పెన్షనర్స్ సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య పేర్కొన్నారు. వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో 11 శాతం ఉన్న వయోవృద్ధుల సంక్షేమాన్ని చేసుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. తాము గత సంవత్సరాలుగా ఇతర రాష్ట్రాల మాదిరిగా వయోవృద్ధులకు ఆర్టీసీ ప్రయాణంలో రాయితీ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు. తమ



సమస్యల పరిష్కారానికై మంత్రివర్గంలో ప్రత్యేక శాఖ ఉండాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 15 మంది వయో వృద్ధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, వేనేపల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువర ప్రసాద్, పొట్ట జగన్మోహన్ రావు, భ్రమరాంబా, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర సవత్సుల జీవన గాదలే తెలుగు సాహిత్యానికి చిహ్నాలు

*మునగాల ప్రభాతవార్త:*

బీసీ అస్తిత్వానికి ఊపిరిలూదుతున్న కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, సాలెల మగ్గం, ఔసుల కుంపటి సహస్రవృత్తుల జీవనగాధలే తెలుగు సాహిత్యానికి అసలైన చిహ్నాలని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. శరీరాన్ని కుంపటి చేసుకుని తన కంఠాన్ని కొలిమిగా మార్చుకుని సుత్తి, దిమ్మెస, పట్టకారులతో చెక్కిన కళాశిల్పాలే తెలుగు సాహిత్యానికి నజరానాగా ప్రకాశిస్తున్నాయన్నారు. బాణాల శ్రీనివాసరావు రాసిన కుంపటి దీర్ఘకవితను ఆదివారం బాణాల పుట్టి పెరిగిన మునగాల మండలం, నారాయణగూడెం(తురకగూడెం) గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్తుల సమక్షంలో జూలూరు గౌరీ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకావిష్కరణ సభలు నగరాల కళావేదికల నుంచి పల్లెలు, గ్రామాల ఆవరణల్లోకి తీసుకువెళ్లే కొత్త సంప్రదాయం కొనసాగం కవిత్వ మూలాలను బీసీ అస్తిత్వం వైపునకు పయనించడమేనని ఆయన చెప్పారు. కుంపటి దీర్ఘకవితను గ్రామస్తుల సమక్షంలో జూలూరు గొంతెత్తి ఆసాంతం చదువుతుంటే గ్రామస్తులు ఉత్కంఠకు, ఆనందానికి, పారవశ్యానికి గురయ్యారు. ఊరు దృశ్యాన్ని 50 ఏళ్ళ క్రితం ఆనాటి సామాజిక పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు కుంపటి కవితలో ఉన్నాయని గ్రామస్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల సీనియర్ నాయకులు ఉప్పల యుగంధర్ రెడ్డి, దేవినేని వీరభద్రరావు, నారాయణగూడెం గ్రామనాయకులు గోపిరెడ్డి కోటిరెడ్డి, నాగిరెడ్డి, సూరగాని రాంబాబు, సోమిరెడ్డి వీరారెడ్డి, కాసాని వీరస్వామి, ప్రతాపరెడ్డి, మిట్టగణపుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా

*కోదాడ ప్రభాతవార్త:*



పట్టణంలోని నయా నగర్‌లో దేవీ నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకుంటున్నారు. నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు, భక్తులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. 19వ వార్డులో భవాని నగర్ గణేష్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మండపం వద్ద మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంతో భక్తులను ఆశీర్వదించారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అన్నారి నర్సిరెడ్డి, ధారావత్ హాజీయ్ నాయక్, సీతారామారావు, చెంచు రామయ్య, గాయం వెంకటరెడ్డి, జెట్టి రామిరెడ్డి, వేనేపల్లి ప్రసాద్ రావు, పబ్బా గీతా దేవి, తుడుపునూరి మంజుల, కొండూరు మాధవి, బుగ్గారపు రేఖా రాణి, శివకోటి రజిత తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

*నడిగూడెం,అక్టోబర్06,ప్రభాతవార్త :*

మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులపై మూల తిరుగుడు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. అధికారులు హెచ్చరిక బోర్డులు మూల తిరుగుళ్ళ వద్ద ఏర్పాటు చేయకపోవడం అన్యాయమంటున్నారు. చాకిరాల, రామాపురం, సిరిపురం, వల్లాపురం, బృందావనపురం, తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులపై పలు చోట్ల మూల తిరుగుళ్ళు ఇబ్బందిగా మారాయి. గతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు దెబ్బతిన్నాయి. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇరుకు రహదారులకు తోడు మూల తిరుగుళ్ళు ఇబ్బందిగా ఉన్నందున వెంటనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేలకొరిగిన వరి పంట

*మునగాల ప్రభాతవార్త:*



వరి పంట నేలకొరిగిన సంఘటన మండల పరిధిలోని ము కుం దా పు రం లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ముకుందాపురం గ్రామానికి చెందిన ముస్కుల సైదిరెడ్డి వరి పంట ఇవాళ మధ్యాహ్నం వచ్చిన ఈదురుగాలికి నేలకొరిగినట్లు బాధితుడు తెలిపారు. పద్మ రకం వెరైటీ ఏ పుగా పెరగడంతో నేలకొరిగింది అని అన్నారు. రైతులు వాతావరణ దృష్ట్యా జాగ్రత్తలు వహించాలని, వరి పంటకు యూరియా మోతాదు కూడా అధికంగా వేయకూడదని సూచించారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో నేలకొరిగిందని, భారీగా ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని సదర్ రైతు ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం సర్వే చేసి ప్రకృతి వైపరీత్యంగా గుర్తించి బాధితులు ఆదుకోవాలని అన్నారు.




## లలిత త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం,అక్టోబర్06,ప్రభాతవార్త :*

మండలంలో దేవీనవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గామాత శ్రీలలిత త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాల్లో వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నిత్యం పలువురు దంపతులు పీటలపై కూర్చుంటున్నారు. పూజారులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నడిగూడెం రత్నవరం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం, బృందావనపురం, రామచంద్రాపురం, తదితర గ్రామాల్లో దేవీనవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీల సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

*నడిగూడెం,అక్టోబర్06,ప్రభాతవార్త :*



గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని రామాపురం గ్రామంలో సీపీయం గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామశాఖ కార్యదర్శిగా ఏనుగుల మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజాసమస్యల పరిష్కారానికి అందరిని కలుపుకుపోతూ పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, వీరయ్య, రాములు, పవన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ స్కూల్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్

*నడిగూడెం,అక్టోబర్06,ప్రభాతవార్త :*

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో ఇంటర్‌మీడియట్ ద్వితీయ



సంవత్సరం చదువుతున్న 12 మంది విద్యార్థులు వృత్తివిద్యలో భాగంగా రిటైల్ ట్రేడ్‌కు సంబంధించి ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. విద్యార్థులు దసరా సెలవుల్లో 10 రోజుల పాటు 80 గంటలు రిటైల్ స్పోర్ట్స్‌లో ఇంటర్న్‌షిప్ చేశారు. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులకు ప్రయోగ పూర్వక పరిజ్ఞానం లభిస్తుందని ప్రిన్సిపల్ సాయిఈశ్వరి తెలిపారు. ఇంటర్న్‌షిప్ ఒకేషనల్ ట్రైనర్స్ మధు, విజయరాణి పర్యవేక్షణ చేశారు.

## డీజేలకు అనుమతి లేదు

**మునగాల ప్రభాతవార్త:** డీజేలకు అనుమతి లేదని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు దసరా సందర్భంగా డీజేలు పెట్టి శబ్ద కాలుష్యం చేయవద్దని డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. డీజే శబ్దానికి ఆరోగ్య సమస్యలు వెలువెత్తుతున్నాయని దీనికి భిన్నంగా వ్యవహరించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# మాదక ద్రవ్యాల నివారణలో ప్రజల సహకారం ఉండాలి

## అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు




నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా చేపట్టిన కార్యాచరణలో బాగంగా ఇప్పటివరకు ఎంతో ప్రగతి సాధించిన పోలీసులు నల్లగొండ జిల్లాలో ఎస్పీ శరత్ చంద్ర నేతృత్వంలో జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఎంతో కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం నార్కట్‌పల్లి పోలీసులు ఎంతో చాకచక్యంతో అక్రమంగా విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిర్దిష్ట సమాచారం మేరకు సదరు నిందితుడిని పట్టణ కేంద్రంలో మాటు వేసి పట్టుకున్నారు. విశాఖ పట్నం జిల్లా పెదుర్తి మండలం ద్రోనమరాజు నగర్‌కు చెందిన సాగి దిలీప్ వర్మ తండ్రి మోషరాజు వయసు .26 సంవత్సరాలు వృత్తి రిత్యా ఫుడ్ క్యాటరింగ్ చేస్తూ ఉంటాడు. కానీ ఎక్కువ డబ్బులను తక్కువ సయమంలో సంపాదించాలనే అత్యాశతో చదువుకుని మంచి భవిష్యత్తును ఏర్పరచు కోవాల్సిన విద్యార్థులకు గంజాయి అలవాటు చేసి వారికి దానిని సప్లయి చేస్తూ డబ్బులు సంపాదించేందుకు హైద్రాబాదులో 2 కిలోల గంజాయిని కొనుగోలు చేసి అక్కడ కొంత మొత్తాన్ని అమ్మి మిగిలిని 650 గ్రాముల గంజాయిని చిన్న చిన్న పాకెట్లుగా ప్యాకింగ్ చేసి పట్టం శివారులోని స్వెక్ట్రా వెంచర్‌లో అక్కడి వారికి మరియు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన గంజాయి త్రాగే వారికి విక్రయించ డానికి ప్రయత్నిస్తుండగా శనివారం ఉదయం స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనబడిన సదరు నిందితుడిని పట్టుబడి చేసి అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుండి స్కూటి, 16,500/- రూపాయల విలువ చేసే గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తుడిని పట్టు కోవడంలో కృషి చేసిన ఎస్సై క్రాంతి కుమార్, సిబ్బంది రాము, గిరిబాబు, తిరుమలేష్, శివశంకర్ మరియు శ్రీనివాస్‌లను ఎస్పీ శరత్‌చంద్ర అభినందించి ప్రోత్స హించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి సిఐ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వినియోగం పై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదంతో అణచివేయడానికి ప్రయత్నిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. వీటికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న యువత ఆ మత్తునుండి బయటపడాలని మాదకద్రవ్యాల సరఫరా, అమ్మే వక్తుల పైనే కాకుండా సేవించే వినియోగించే వ్యక్తులపైన కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుటామని ఎస్పీ చేసిన హెచ్చరికలను గుర్తు చేస్తూ ఎంతటివారినైనా వదిలేది లేదని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం గురించి తెలిసిన వారిగురించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే 100 పై కానీ 8712670266 నంబర్లపై సమాచారం అందించాలని, సమాచారం అదించినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదక ద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచు కోవాలని కోరారు. కార్యక్రమంలో నార్కట్పల్లి పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్యవంతమైన నవలలు వట్టికోటి నుండే ...నర్రా

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త




తెలంగాణ సంస్కృతి , గ్రామీణ సామాజిక జీవన విధానాన్ని తెలిపే నవలలు రావాలని ప్రముఖ రచయిత,తెలంగాణ తెలుగు పరిశోధక మండలి అధ్యక్షుడు డా॥నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు. వట్టికోట ఆళ్వారుస్వామి వ్రాసిన ప్రజల మనిషి నవల నుండి పొత్తి నవల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యవంతమైన నవలలను తెలుగు సాహిత్యానికి అందజేసిందని తెలిపారు. చైతన్యవంతమైన నవలలను తెలుగు సాహిత్యానికి అందజేసిందని తెలిపారు. పొత్తి నవలా విశ్లేషణ, శైలి, ప్రత్యేకత తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, మాండలిక ప్రాముఖ్యతను వివరించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రాంలో తెలంగాణ సాహితీ, డివైఎఫ్ఐ సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల యూత్ లిటరరీ ఫెస్ట్‌లో భాగంగా ప్రసంగించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వ విద్యాలయ అసిస్టెంట్ ప్రొ. డా॥ఎస్. రఘు, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి, కథా రచయిత్రి నస్రీన్ ఖాన్, గడ్డం మోహన్ రావు, ఆమనగంటి వెంకటేశ్, కోట రమేష్, హష్మిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలని సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త





ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వేణుగోపాలుని దర్శించుకోవడం ఆధ్యాత్మిక తృప్తిని కలిగించిందని సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి ఎల్. నరసింహ్మారెడ్డి తెలిపారు. ఆదివారం అగ్రికల్చర్ కమిషనర్ లోక వెంకట్‌రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహ్మారెడ్డి, అడ్వకేట్ మధుసూధన్ రెడ్డిలతో కలిసి మండలంలోని గోపలాయిపల్లి లో కొలువైఉన్న స్వయంభువు శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం గురించి తెలసుకుని స్వామి వారిని దర్శించు కోడానికి వచ్చిన తమకు ఎంతో సంతప్తి కలిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కలియ తిరిగి అక్కడి ప్రశాంతతను ఆస్వాదించి ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణంలో హరి హరులను దర్శించుకోవడం మానసిక ఆనందాన్ని , ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగించిందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఆలయ అభివృద్ధికి సహకరించాలని, దీనిని ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దితే స్వామి వారి ఆశీస్సులు అందరికీ లభించడంతో పాటు క్షేత్ర మహిమ అందరికీ తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కనదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



పట్టణం కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సామరస్యాలతో పండుగలను జరుపుకునేందుకు ప్రజలు సఖ్యతతో సమన్వయంతో సహకరించి ఐక్యతను చాటాలని, అందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించి పట్టణ ప్రజలు సుఖశాంతులతో తులతూగాలని కోరుకున్నానని తెలిపారు.

# జీవనోపాధిని కోల్పోతున్న మత్స్యకారులు

## ఎన్నికలు నిర్వహించని మత్స్యశాఖ అధికారులు



**చిలుకూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని బెతవోలు గ్రామంలోని ముదిరాజులు మరియు బెస్తలు కలిసి సుమారుగా 600 మంది పైగా మత్స్యకారులు ఉన్నారు. 2018 నుంచి నేటి వరకు ఎలాంటి మత్స్యశాఖ ఎన్నికలు గాని జీవనోపాధికి సంబందించి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవని కొంత మంది మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. దళారుల వల్ల మత్స్యశాఖ ఆగమై రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. గ్రామంలో రెండు పెద్ద చెరువులు ఉన్నాయని చెరువులల్లో ప్రభుత్వం చెపలు పోసిన మరియు సొసైటీవారు చెపలు పోసిన ఉపాధి అవకాశలు లేకుండా దళారులు కారణంగా మత్స్యకారులు జీవనం ఆగమ్యగోచరంగా తయారరైదని వారు తెలిపారు. ఇదేమని అడిగితే బౌతిక దాడులు కుడా వెనుకాడకుండా బయా భ్రాంతుకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇపటికైనా ప్రభుత్వం వారు మత్స్యశాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించి తక్షణ చర్యలు తీసుకొని మాకు జీవనోపాధి కల్పించాలని మత్స్యకారులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బుడిగం నాగేశ్వరరావు, ముదిరాజు సంఘ అధ్యక్షులు నాగటి చిన న్నరాములు, గనపారపు నాగేశ్వరరావు, వెంకటప్పయ్య, ఉపెందర్, సతీష్, శ్రీను మెరిగ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పెద్దల జేబులు నింపేందుకే రూ.I.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళణ

– రేగట్టె



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త** ఢిల్లీ పెద్దల జేబులు నింపేందుకే తెలంగాణ కాంగ్రెస్ సర్కారు రూ.1.50లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళణ పనులు చేపడుతుందని నల్లగొండ జిల్లా గ్రంధాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు. 2028 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మూసీ ప్రక్షాళణలను తీసుకోచ్చారని ఆయన విమర్శించారు. ప్రక్షాళణ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. నిజంగా కాంప్రగెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ చర్యపై ప్రజాభిప్రాయం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ప్రాజెక్టుకైనా డిపిఆర్ అనేది జీవనాడివంటిదని ఇంత పెద్ద మొత్తం బడ్జెట్ తో చేపట్టబోతున్న మూసీ ప్రక్షాళణకు డిపిఆర్ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టు డిపిఆర్ ఫైనల్ అవ్వకుడా పేదల ఇండ్లు ఎందుకు కూల్చుతున్నారో క్రాంగెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వర ం జలాలతో రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం పండించింది ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులే అని గుర్తు చేశారు. అప్పుడు వికాసంలో నడిచిన రాష్ట్రం రేవంత్ హయాంలో విధ్వంసంగా మారిందని ధ్వజమెత్తారు.

# నిడమనూరు మార్కెట్ చైర్మన్‌గా అంకతి సత్యం



**నిడమనూరు, అక్టోబరు 06, ప్రభాతవార్త:** నిడమనూరు మండలం పార్వతీపురం గ్రామానికి చెందిన అంకతి సత్యనారాయణ (సత్యం) మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమయ్యారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యడవెల్లి రంగశాయిరెడ్డి ప్రధాన అనుచరుడు పార్వతీపురం గ్రామానికి చెందిన అంకతి సత్యంను నియమించారు. వైస్ చైర్మన్‌గా త్రిపురారం మండలానికి చెందిన బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి డైరెక్టర్లుగా నిడమనూరు మండలం నుంచి వంగాల అనిల్‌రెడ్డి, పాల్వాయి చంద్రశేఖర్‌రెడ్డి, యాకూబ్‌అలీ, మన్నెం శంకర్, మెండె వెంకటేశ్వర్లు, సపావత్ శ్రీను, త్రిపురారం మండలం నుంచి అనుముల మంజుల, పోలగాని పరశురాంగౌడ్, గంగుల గుర్వయ్య, కూరపాటి సైదులు, ట్రేడర్లుగా బెలిదె అశోక్, రేపాల మధుసూదన్ నియమితులయ్యారు.

## నేడు ఛలో కలెక్టరేట్‌కు డీజే యజమానుల పిలుపు

*జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈనెల 7న ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి డీజే యజమానులు పెద్దఎత్తున తరలిరావాలని డీజే అసోసియేషన్ జనగామ జిల్లా సభ్యులు కోరారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీగార్డెన్‌లో డీజే సౌండ్ సిస్టమ్ గల యజమానులు వారి సమస్యల పరిష్కారం కోసం ఆదివారం సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎన్. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా వ్యాప్తంగా పన్నెండు మండలాలకు సంబంధించిన డీజే యజమానులు రెండువందల మంది వరకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధికోసం లక్షలు అప్పులుచేసి డీజెలు కొనుగోలు చేశామని, కానీ గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం, పోలీసు వారు డీజేలు పెట్టకుండా ఆంక్షలు విధిస్తూ తమ పొట్టగడవకుండా చేస్తున్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకోసం నేడు (సోమవారం) జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న డీజే యజమానులు పెద్దఎత్తున కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు గాను హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, డీజే యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు రికవరీ చేసినందుకు సన్మానం

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



ఏపీజీవీబీ బ్యాంక్ పరిధిలోని గ్రామాలలో బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను ఏవోఏలను సన్మానించారు. కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బచ్చన్నపేట బ్రాంచ్ నందు సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఆలీంపురం గ్రామానికి చెందిన శ్రీ తులసి వీవో కవిత వీఓఏ అన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన వెంబరి నాగభూషణంను కూడా బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను బ్రాంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ నర్సైట ఏపీఎం రవి, సీసీకుమార్ బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, నరసింహులు, విజయలక్ష్మీ, తిరుమల, బ్రాంచ్ పరిధిలోని వీవోఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అన్నా చెల్లెలు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిదర్శనం కొన్నె గ్రామం అంటూ గ్రామానికిచెందిన అన్నాచెల్లెలు నిలిచారు. ఒకే ఇంట్లో అన్నాచెల్లెలు ఇద్దరూ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన బల్లపద్మ-సోమయ్య కొడుకు మహేశ్‌కుమార్, కూతురు మౌనికలు ఇటీవల విడుదలైన డీఎస్సీ ఎస్‌జీటీ ఫలితాల్లో వరుసగా 5, 15వ ర్యాంకులు సాధించారు. తండ్రి చిన్నప్పుడే చనిపోగా తల్లి బీడీలు చేసి వీరి ఇరువురిని చదివించగా, ఇద్దరూ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపట్ల గ్రామ ప్రజలు ఇరువురిని అభినందించారు.






## ఆరు తరాల కుటుంబీకులు ఒకటైన వేళ

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

ఆరుత రాల కుటుంబీకులను ఏకంచేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండలకేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్‌హాల్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలకేంద్రానికి చెందిన బోడకుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకంచేసి అందరం ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఈకార్యక్రమానికి ఆయా కుటుంబాల సభ్యులు అయిన బోరకుంటి శ్రీను, బోరకుంటి క్రాంతికుమార్, అనిల్, శశిధర్, పృథ్వీలు ఏకమై తనకుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారం మనమందరం ఒక దగ్గర చేరి మనకుటుంబాల విషయాలను పంచుకుందామని చెప్పడంతో ఆయా కుటుంబాలకు చెందిన వారందరూ ఆదివారం కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆకుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ఇలానే ప్రతీ కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనం సందేశాన్ని ఇచ్చినవారం అవుతామని తెలిపారు. కలిసిన వారిలో డాక్టర్ బోడకుంటి రాములు, రిటైర్డ్ టీచర్ మల్లయ్య, ప్రభాకర్ తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎస్ఐ హమీద్‌ను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

నూతనంగా బచ్చన్నపేట ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్ఐ హమీద్‌ను



బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు ఆదివారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య, మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, బిఆర్ఎస్‌నాయకులు కొండి వెంకటరెడ్డి, ముశినిరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆజాం, భాస్కర్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్, మీస శ్రీనివాస్, బందారం వినయ్, నర్సి రెడ్డి, రాజనర్సయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐ హమీద్‌ను కలిసిన బీజేపీ నాయకులు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలానికి నూతన ఎస్ఐగా ఎస్.కె.హమీద్‌ను బీజేపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా హమీద్‌ను శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు జూకంటి గణేష్, పోతుల వెంకటేశ్, జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, నాయకులు భాస్కర్, నగేష్, మల్లేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహానంద సరస్వతి అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

*జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యతి నర్సింహానంద సరస్వతి ముస్లింలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ జనగామ జిల్లా ప్రెసిడెంట్ ఎండి.జమాల్‌షరీఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన మిషన్ భగీరధ కార్మికులు

*అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని రథంగుట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ నీటిశుద్ధి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో గతనెల రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో శనివారం నుండి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.పండుగల ముందు పల్లెల్లో మిషన్ భగీరథ నీళ్ళురాక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంతో స్పందించిన అధికారులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో వున్నన వేతనాలను గురువారం లోగా మూడు నెలల వేతనాలు చెల్లిస్తామని ఆదివారం ఎస్ఇ తరపున డిఇ మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చి నిరవధిక సమ్మెను విరమింపజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఇచ్చిన హామీని అధికారులు అమలు చేయకపోతే మెరుపు సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ చర్చల్లో మిషన్ భగీరథ డిఇ మహేందర్‌రెడ్డి ఎఇ నితిన్ సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు



కె బ్రహ్మాచారి,ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం నాగరాజు బొల్లు సతీష్ పాయం అనిల్ ఇర్పా లక్ష్మణ్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఆదివాసీ ఐక్యవేదిక

*కరకగూడెం,ప్రభాతవార్త*



కరకగూడెం మండలం నూతన విద్యాశాఖ అధికారి గద్దం మంజులను ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ.. నూతన మండలం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ఆదివాసీ ఆడబిడ్డ ఎంఈఓగా అవకాశం రావడం ఆదివాసీ సమాజం గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలో మారుమూల ఏజెన్సీ మండలమైన కరకగూడెంలో గిరిజన విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లోను ముందుండేల కృషిచేయాలని తెలిపారు

## యువత స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలి;

మదర్ డెయిరీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



**రామన్నపేట, అక్టోబరు6 ప్రభాతవార్త** యువత స్వయం ఉపాధిని ఎంచుకుని నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించాలని మదర్‌డెయిరీ డైరెక్టర్ మండడి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నిధాన్‌పల్లి గ్రామంలో హరిహరపుత్ర కిరాణం జనరల్‌స్టోర్‌ను ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. యువకులు ఉద్యోగావకాశాలకు ఎదురు చూడకుండా ఉపాధి అవకాశాలను ఎంచుకుని రాణించాలని, తద్వారా యువత తమ స్వశక్తితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు బొడ్డుపల్లి రాజు, కొండా శేఖర్, తోటకూరి ఐలయ్య, కొండా మల్లయ్య, భీమనబోయిన చంద్రయ్య, బోడిగె రంగయ్య, వర్కాల గోపాల్, వెలకుర్తి బ్రహ్మాచారి, బొడ్డుపల్లి తిరుపతి, కడారి ఐలయ్య, బోనగిరి రమేష్, వర్కాల శ్రీను, ఆగు లింగస్వామి, లొడంగి రవి పాల్గొన్నారు.

## కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీని అనుమతించవద్దు

రామన్నపేట, అక్టోబరు6 ప్రభాతవార్త



మండల కేంద్రంలో అదానివారు ఏర్పాటు చేయనున్న అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని నిలువదల చేయాలని తెలంగాణ ఉద్యమఫోరం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కొడేటి మురళీ డిమాండ్ చేశారు. అదానీ కంపెనీ వారు రైతుల నుండి కొనుగోలు చేసిన భూములను ఆదివారం తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షతన నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ వెనుకున్న 360 ఎకరాల భూమిని అబద్దాలు చెప్పి రైతులనుండి కొనుగోలు చేశారని, ఇప్పుడు అంబుజా ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామనడం హాస్యాస్పదమని వీలుంటే డ్రైపోర్టు, లాజిస్టిక్ పార్కు గోదాములుగా ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఈ నెల 23నుండి చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి బుచ్చిరెడ్డి, నోముల శంకర్, ఒంటెద్దు రమేష్, ఒంటెద్దు మారయ్య, బట్టె చెన్నయ్య, చిందాల వెంకటేశం, నోముల శ్రీను, శ్యామల బుచ్చయ్య పాల్గొన్నారు.

## అంధకారంలో జాతీయ రహదారి

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ పనులలో భాగంగా సర్వీస్ రోడ్‌లోని విద్యుద్దీపాల స్తంభాలను నిర్మాణ సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో పట్టణంలోని జాతీయ రహదారిపై వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యామ్న మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ చెందిన అధికారులు జాతీయ రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు వేసి ప్రజల ఇక్కట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా బిఆర్ఎస్ ధర్నా

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్ తదితర హామీలు పూర్తి చేయక రైతును మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నేడు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పుల్లయ్య మృతి గౌడ సంఘానికి తీరనిలోటు

నకిరేకల్ 06 ప్రభాతవార్త



నోములకల్లుగీత కార్మిక సంఘం సభ్యుడు దిండుగాల పుల్లయ్య మృతి గౌడ సంఘానికి తీరని లోటని గౌడ సంఘం అధ్యక్షుడు గుండగోని జంగయ్య అన్నారు. ఆదివారం నోముల గ్రామంలోని పుల్లయ్య భౌతికకాయం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. పుల్లయ్య గౌడ్ కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన బాదిని యాదయ్య, జానయ్య, పాపులు, అంజయ్య, ముత్యాలు, గోవింద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త




సబ్బండ కులాలను కలుపుకుని దృఢనిశ్చయంతో పనిచేసి బహుజన సమాజ్ పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయినుండి పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి విద్యావంతులకు అవకాశమివ్వాలని భావించిన జాతీయ కమిటి సూచనల మేరకు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న కత్తుల కాన్షీరాంను నల్లగొండ జిల్లా ఇంచార్జ్‌గా నియమించారు.తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పూర్తి చేయడానికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

శ్రీ దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఎంతో ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు.ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని పదమూడవ వార్డులో నెలకొల్పిన అమ్మవారి మండపంలో నవరాత్రులలో 4వ రోజు సందర్భంగా శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులను అనుగ్రహించిన అమ్మవారి సన్నిధిలో పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి రఘు గీత, చల్లా వాసుదేవ్ కృష్ణవేణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ప్రత్యేక కుంకుమ పూజా, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనాయ పారాయణం నిర్వహించిన భక్తులు అమ్మవారి భజనలు, గీతాలను ఆలపించి మొక్కులు తీర్చుకున్నారు.కార్యక్రమంలో భవానీ మాలాధారులు, కమిటి సభ్యులు, గ్రామప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:



నకిరేకల్ నియోజకవర్గ, చిట్యాల మండల సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గ అధ్యక్షునిగా కొంపెల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కాసుల సత్యనారాయణ గౌడ్, చిట్యాల మండల అధ్యక్షునిగా పంతంగి వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేగులగడ్డ నరసింహా గౌడ్ హాజరయ్యారు.

## కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:



స్థానిక కనకదుర్గ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు శ్రీలలిత త్రిపుర సుందరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు కుంకు మార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దేవాలయ ఛైర్మన్ మారగోని ఆంజనేయులు, ధర్మకర్తలు బుర్ర విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సింహారెడ్డి, రుద్రవరం లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ తదితరులున్నారు.

## ప్రీమియం లీగ్‌కు ఆహ్వానం

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:




మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహించి వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లకు హాజరుకావాలని కోరుతూ ఎస్ఐ ధర్మాను ఆ గ్రామ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆహ్వానించారు. సాగర్ నరేష్, మేడి హరికృష్ణ, నర్రా బిక్షం రెడ్డి, సొల్లేటి రవి,జాల సైదులు తదితరులు ఉన్నారు.

# లలిత త్రిపుర సుందరీగా అమ్మవారు

*మిర్యాలగూడ, అక్టోబర్ 6 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లోభాగంగా ఆదివారం అమ్మవారిని శ్రీవైష్ణవిదేవి శ్రీలత త్రిపుర సుందరీదేవిగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. 9న మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో సావ ూహిక అక్షరాభ్యాసాలు నిర్వ హి స్తు న్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ త్రిపురనేని శరత్‌బాబు తెలిపారు. పరిసరప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొ ప్పన , సత్య నారాయణ, రామ్మూర్తి, ఈ వో రాజేంద్రప్రసాద్, ఆలయ జయశంకర్, ఆల య పూజారి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ





పట్టణంలోని అశోక్‌నగర్‌లో జరుగుతున్న కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి(బిఎల్ఆర్)-మాధవి దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 69 క్వింటాళ్ల రేషన్ బియ్యం మాయం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని రాయగిరి గ్రామంలోని రేషన్ షాప్ నెంబర్ 7, మాస్ కుంట 37 రెండు షాపులకు సంబంధించి ఒక్కడే డీలర్ నిర్వహిస్తుండగా గత కొన్ని రోజులుగా రెవెన్యూ అధికారులకు సెలవు పత్రం సమర్పించడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు శనివారం రేషన్ షాపులో తనిఖీ చేయగా ఆన్లైన్ లెక్కల ప్రకారం ఉండవలసిన నిల్వ బియ్యంలో సుమారు 69 క్వింటాళ్లు తక్కువగా ఉన్న విషయాన్ని నిర్ధారించినట్లు గ్రామస్తులు తెలుపగా ఈ విషయమై రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులను వివరణ కోరగా తేడా జరిగిన విషయం గుర్తించామని, ఈ విషయంపై డీలర్‌ను సంప్రదించగా సరియైన సమాధానం చెప్పకపోవడంతో అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సాయి నాధుడిని దర్శించుకున సినీ హీరో శ్రీకాంత్,తరుణ్

**సాయి నాధుడిని దర్శించుకున సినీ హీరోశ్రీకాంత్,తరుణ్**

**చింతపల్లి మండలంలో సినీ హీరోల సందడిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలుఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ**

*చింతపల్లి,6అక్టోబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శిరిడి సాయినాధుడిని ఆదివారం సినీ హీరో శ్రీకాంత్, తరుణ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సాయినాధుని దేవాలయం విరజిల్లుతుందని ,రానున్నరోజుల్లో ఈ ఆలయం రెండవ శిరిడీగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయంలోని గోశాల ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. శిరిడి సాయినాధున్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సాయినాధునికి, గోశాలలో ఆయన



ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వెంచర్‌ను సినీ హీరో శ్రీకాంత్, తరుణ్‌లతోపాటు పలువురు సినీ ప్రముఖులు ,దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్నగర్, బెల్లంపల్లి ప్రాజెక్టు వల్లనే ఆలేరుకు గోదావరి జలాలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ఆలేరు నియోజకవర్గానికి శ్రీరామ్ నగర్, బెల్లంపల్లి ప్రాజెక్టు వల్లనే గోదావరి జలాలు వస్తున్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టు వల్లనే ఆలేరు నియోజకవర్గం నీళ్లు వచ్చాయని, ఈ విషయాన్ని తెలవక మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గానికి గోదావరి నీళ్లు తేవడానికి చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదోత్తు సుధాకర్, నాయకులు తుమ్మల తిరుపతి రెడ్డి, కొండం సత్తిరెడ్డి, తాడికొండ రాజు, నవీన్ నాయక్, ఉచితపు ఆంజనేయులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో సాధారణంగా భక్తుల రద్దీ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారి ఆలయానికి ఆదివారం సెలవు దినం కావడంతో సాధారణంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నిత్య కళ్యాణంలో భక్తులు పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. కొండపైన ఆలయ పరిసర ప్రాంతాలు ప్రసాద విక్రయశాల కొండ క్రింద వ్రత మండపాలు కళ్యాణ కట్ట పుష్కరిణి ప్రాంతాలలో భక్తులు సాధారణ స్థాయిలో వచ్చారు. స్వామివారి దర్శనానికి సర్వదర్శనానికి గంట సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి 20 నుంచి 30 నిమిషాల సమయంలో స్వామివారి దర్శనం జరుగుతున్నట్టుగా భక్తులు తెలిపారు.

# నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*గుండాల ప్రభాతవార్త:*




మండలంలోని సుద్దాల గ్రామపాల ఉత్పత్తి సంఘం భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రంను అందజేశారు. నిధులను తక్షణమే మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బడక వెంకన్న, పాల సెంటర్ చైర్మన్ వై.మైసయ్య, మండల కాంగ్రెస్ నాయకులు జంపాల సోమన్న, కృష్ణారెడ్డి, మిరాల కుమార్, బత్తిని మల్లయ్య, గూడ నర్సయ్య, వై.యదయ్య, బండ మల్లేష్, మలిపెద్ది మాధవ రెడ్డి, మహేష్, బద్దుల ఎల్లయ్య, అంగడి కిష్టయ్యపాల్గొన్నారు.

# శ్రీలలితాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల ు గవ రోజు శ్రీ లలితాదేవి అల ంకారంలో అమ్మవారు దర్శన





మిచ్చారు. ప్రాతఃకాల పూజ, అర్చనలు, పారాయణములు, గాయత్రీ జపములు, లలిత సహస్రన ామార్చన, మధ్యాహ్న పూజ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసా ద వితరణ ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంకాలం శ్రీదేవి చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పరామర్శ

నాంపల్లి,6అక్టోబర్,ప్రభాతవార్త:



నాంపల్లి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నాంపల్లి మండల మాజి జెడ్పీటిసి, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ కర్నాటి రామలింగం కుటుంబాన్ని ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరా మర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అదేవిదంగా మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన నాంపల్లి మండల మాజి ఎంపిపి దండిగ నాగమణి భర్త దండిగ వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి , కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీటిసి వెలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా నాయకులుఏరెడ్ల రఘుపతిరెడ్డి , మాజి ఎంపిపి పూల వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

కేతేపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం రాయపురం గ్రామానికి చెందిన బొజ్జ ఆరోగ్యం కుమార్తె వివాహ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## లలితాత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 6:



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అదివారం అమ్మవారు లలితా త్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండపాన్ని విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సజ్జల రఘుపతిరెడ్డి నాగమణి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సజ్జల గోవిందరెడ్డి, లక్ష్మమ్మ, భీమనపాటి శివారెడ్డి, మేకల పరమేశ, కృష్ణవేణి, భూదేవి, ఉడుతూరి జయమ్మ, ఉడుతూరి లక్ష్మమ్మ, సతీష్, కనకరాజు బ్రహ్మం, చెన్ను జాన్‌రెడ్డి, ఉడుతూరి జాన్‌రెడ్డి, ఉడుతూరి కళమ్మ, పల్లె ధనమ్మ, పాతనబోయిన వెంకటయ్య, నవీన్, దృవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

కేతేపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం రాయపురం గ్రామానికి చెందిన బొజ్జ ఆరోగ్యం కుమార్తె వివాహ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.


## గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల నియామకం

చండూరు రూరల్,6అక్టోబర్,ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం అదివారం చండూరు మండలంలో గల గొల్లగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో ఆదివారం బెల్టుషాపుల నిర్మూలన కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను నియమించారు. కమిటీలో అన్ని వయసులవారిని అందులో ఐదుగురు మహిళలతో కలిసి మొత్తం 15 మందితో కమిటీని నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామంలో బెల్టుషాపులు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకుండా , అమ్మకుండా కమిటీ సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ గ్రామావృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ మాజి సర్పంచ్ సాపిడి రాములు, తాస్కానిగూడెం గ్రామ మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగరాజు, బంగారుగడ్డ మాజి ఎంపిటిసి ఇరిగి రాజు, గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనూయులు, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఎక్కి మహిళలతో ముచ్చటించిన రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,6అక్టోబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా ఆదివారం మునుగోడు బస్ స్టేషన్‌ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించారు. అప్పుడే చౌటుప్పల్ నుండి మునుగోడు వైపు వెళుతున్న ఆర్టీసి బస్సు బస్టాండ్‌కు రావడంతో ఆయన బస్సు ఎక్కి మహిళలను పలకరించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఎలా ఉందని కాసేపు ముచ్చటించారు. ప్రతి రోజు ఎంతమంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. అయితే ఉచిత ప్రయాణం చేస్తున్నతాము దర్జాగా కూర్చుంటున్నామని, టికెట్ తీసుకున్నవాళ్లకు బస్సులో సీటు దొరకడంలేదని ఒక మహిళ మాటతో బస్సులో ఒక్కసారిగా అందరూ నవ్వారు.

## 108 అంబులెన్స్‌లో ఆకస్మిక తనిఖీలు

బీబీనగర్, అక్టోబర్ 6 పభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో 108 అంబులెన్స్‌లో జిల్లా ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ మహేష్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర బ్ంగా ఆయన మాట్లాడుతూ కేసు వచ్చిన వెంటనే అంబులెన్స్ బయలుదేరాలని సూచిం చారు. ప్రజలు 108 సిబ్బంది ఈఎంటిలు గిరి, రవికుమార్, పైలెట్లు రాఘవేంద్ర, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.




## బిఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత

మర్రిగూడ,6అక్టోబర్,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీలో ప్రాథమిక సభ్యత్వం పొందిన మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన మహిళ మాదగోని రాములమ్మ గత 5 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది, కాగా పార్టీ తరుపున మంజూరు అయిన 2లక్షల రూపాయల బీమా చెక్కును మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం మృతురాలి కుమారుడు వెంకటేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ దంటు జగదీశ్వర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మొత్తం శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు రాందాస్ రాములు, వనపర్తి వెంకటేష్, మెరుగు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు

...అక్రమ మద్యం విక్రయదారులకు పోలీసుల హెచ్చరిక



**మర్రిగూడ,6అక్టోబర్,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని మర్రిగూడ ఎస్ఐ కె,రంగారెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన మండలం లోని దామర భీమనపల్లి గ్రామంలో అక్రమ మద్యం విక్రయ బెల్టు షాపుపై దాడులు నిర్వహించి 12 లీటర్ల లిక్కర్ సీసాలను స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఆకుల రవీందర్

**బీబీనగర్, అక్టోబర్ 6 పభాతవార్త** బీబీనగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం భవనంలో మున్నూరు కాపు సంఘం సభ్యుల ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకునాన్రు. అధ్యక్షునిగా ఆకుల రవీందర్, ఉపాధ్యక్షులుగా నర్సింహా, బాలరాజు, నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటేశం, కోశాధికారిగా పెంచికల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా పరమేస్, సదానందం, కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, భాస్కర్, మహేదంర్, సురేష్, సభ్యులుగా మల్లేశం, నర్సింహా, సత్యనారాయణ, పోచయ్య, రాము, జానకిరామ్, జగన్, గణేష్, శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలు తీరని అన్యాయం

**- 6శాతం ఉన్నోళ్లకు 10శాతం రిజర్వేషన్లా**
**-55శాతం ఉన్నోళ్లకు 27శాతం రిజర్వేషన్లా..ఇదెక్కడి న్యాయం**
**-బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెఓలు దీపేందర్ ఆవేదన**



*నల్లగొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం ప్రకటించిన డీఎస్సీ ్ర ఫలితాలలో బీసీలకు తీవ్ర అనా ్యయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడబ్ల్యూఎస్ అంటే ఉన్నత కులాల్లో ఆర్థిక వెనకబాటు ఆధారంగా విద్య ఉద్యోగాలలో వీరికి మొత్తంగా ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని సమాజంలో 6శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలను నట్టేట ముంచే చర్య అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా అర్హత ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేడశారు. సమాజంలో 60శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం అగ్రవర్ణాల పరిపాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పున:పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రియను అగ్రవర్ణాల జనాభా శాతంలో ఉన్న సరైన పేదలకే అమలు జరిగేలా ప్రణాళికను సిద్ధం చేసిన తరువాతే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఈడబ్ల్యూఎస్ కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ఆదాయ వివరాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జనాభా దమాషా ప్రకారం విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాలలో 60శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యాక్షుడు వనం వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## ఎండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని

*మిర్యాలగూడ, అక్టోబర్ 6 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలో ఉన్న స్కాలర్‌షిప్‌లు, మెస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడుకుర్రా సైదానాయక్ అన్నారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేద విద్యార్థులు ఉన్నత ాస్థాయి విద్యనభ్యసించ లేకవిద్యకు దూరమవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో బకాయిలో ఉన్న సాల్కర్‌షిప్‌లు, ఫీజురీంబర్స్‌మెంట్ ఇప్పటి వరకు విడుదల చేయకపోవం శోచనీయమన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జగన్‌నాయక్,న్యూమాన్, కన్వీనర్ ప్రసన్న, వీరన్న, సంపత్, మనీ, సిపాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

*రాజాపేట అక్టోబర్ 6, ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యమ్రాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మండలంలోని బొందుగుల, రాజ ాపేట, కుర్రారం, గ్రామాలలో నిర్వహించారు. దాచేపల్లి రాజు ఆ ధ్వ ర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల ్లేశం, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధూరి చంద్ర,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్,దాచేపల్లి శ్రీనివాసులు, మేకల రమేష్, బడుగు జహంగీర్, చలమల్లపల్లి లక్ష్మణ్, మెండు భగవాన్‌రెడ్డి, బూరుగు శేఖర్‌రెడ్డి, నరేష్, వెంకటేష్, రవి, హర్షవర్ధన్‌రెడ్డి, శీలం పాపిరెడ్డి, రాజ్యం నగేష్,ఆయా గ్రామశాఖల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపు వర్ణం చీరలు ధరించి బతుకమ్మ వేడుకలు జరుపుకున్న ఆర్యవైశ్య మహిళలు

*రాజాపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త :*



బతుకమ్మ సంబరాలలో భాగంగా ఆదివారం రాజాపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు ఎరుపు వర్ణం చీరలను ధరించి వేడుకలను జరుపుకున్నారు. శ్రీరామకృష్ణ సాయి మందిరం వద్ద వివిధ పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సాంప్రదాయంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. విశేషమైన రోజు కావడంతో గౌరమ్మను కూడా ఏర్పాటు చేసి పూజించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో బతుకమ్మ సంబరాలు కొనసాగాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




*పెన్‌పహాడ్,6అక్టోబర్,ప్రభాతవార్త:*
తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే పిల్లల భవిష్యత్తును గురువులు నిర్ధేశిస్తారని ,గురువుల అడుగు జాడల్లో ముందుకు వెళ్లిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యను అభ్యసించిన 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టీచింగ్‌స్టాఫ్ శ్రవణ్‌కుమార్, అరుణ్ కుమార్, వెంకట్‌రెడ్డి, నాన్ టీచింగ్ స్టాఫ్ బాబు పాల్గొన్నారు.అంతకుముందు పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ ఉద్యోగ వ్యాపార స్థితిగతులు, జీవితానుభవాలు ఒకరినొకరు పంచుకుంటూ చిన్ననాటి పాఠశాల స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.తమకు పాఠాలు బోధించి తమ ఉన్నత స్థితికి కారకులైన ఉపాధ్యాయులను జ్ఞాపకం చేసుకుంటూ ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆత్మీయ ఆత్మీయ సమ్మేళన మధుర స్మృతులను తలుచుకుంటూ వీడ్కోలు తీసుకున్నారు.

# శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా దుర్గామాత దర్శనం

## పూజలు నిర్వహించిన ఆలయ నిర్మాణ కర్త దంపతులు

*పెన్‌పహాడ్,6అక్టోబర్,ప్రభాతవార్త:*
మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు 4వ రోజు శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచి ్చంది.ఇం దులోభాగంగా ధూపహాడ్ గ్రామంలో దుర్గాభవాని ఆలయంలో దుర్గా భవాని ఉత్స వ విగ్రహానికి అర్చకులు , వేదపండితులు దుర్వేరి శాస్త్రి చేతులమీదుగా దేవాలయ నిర్మాణ కర్త,మాజి సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు,ధర్మపత్ని స్వాతి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.ఈకార్యక్రమంలో కీత సరోజనమ్మ,చెరుకుపల్లి ధనలక్ష్మి, సావిత్రమ్మ,మారం జ్యోతి, గోకని రాంబాయమ్మ, మల్లెపల్లి లింగమ్మ, రామినేని పుష్పమ్మ, ఎరకలి అన్నపూర్ణ,గోపగాని విజయలక్ష్మి,పబ్బతి శ్రీదేవి, నిమ్మల పావని, బిట్టు ధనమ్మ,మల్లేపల్లి సరోజనమ్మ, మసనం పద్మ,నాగమ్మ,పిన్నమనేని విజయలక్ష్మి,గ్రామ ప్రజలు ,భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన

**..మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

*నూతనకల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన మరికంటి వీరస్వామి భారత రాష్ట్ర సమితి పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్త.కాగా గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో వీరస్వామి మృతి చెందగా, వెంటనే స్పందించి తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ మృతుడికి సంబందించిన ఎఫ్ఐఆర్ కాపీలు,పోస్టుమార్టం రిపోర్టులను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపించారు. పార్టీనుండి మంజూరు అయిన 2లక్షల రూపాయల చెక్కును మృతుని సతీమణి సంతోషకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,మాజీ జెడ్పీటిసి నర్సింగ్ నాయక్ ,తుంగతుర్తి



మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, ఎర్రపహాడ్ మాజీ ఎంపిటిసి గాడుదుల లింగరాజు,గ్రామ మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి,ఉప సర్పంచ్ మణికంటి పరమేష్; నాయకులు జటంగి వెంకన్న, గురవయ్య, మడ్డి ఉప్పలి ,చౌగాని వెంకటేశ్వర్లు, చిరంజీవి, యూత్ అధ్యక్షులు జటంగి సతీష్, శ్రీకాంత్, జంపన్న,రాము, బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి వెండి కళ్లు బహుకరణ

**అర్చకునికి అందించిన దాత పంతు నాయక్**

*పెన్‌పహాడ్,6అక్టోబర్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి కోటిరెడ్డి ఆద్వర్యంలో వేద పండితులు సత్యనారాయణ శర్మ చేతులమీదుగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హైద్రాబాద్‌కు చెందిన భూక్య పంతు నాయక్ అమ్మవారికి రెండు జతల వెండి కళ్లను ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మకు అందించారు.కాగా గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారు భక్తులకు రోజుకో అవతారంగా దర్శనమిచ్చి కోరినవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతోందని



అన్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మామిడి శ్రీనివాస్,మాలధారణ స్వాములు ,మహిళలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

*పెన్‌పహాడ్,6అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత కమిటి ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అన్న ప్రసాద వితరణకు సూర్యపేటకు చెందిన అనుష స్పీచ్ హియరింగ్ సెంటర్ డా.ఎన్ .సాంబశివారెడ్డి సోదరులు 50వేల రూపాయలను కమిటీవారికి అందించి సహకరించారని , వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు.ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం పెద్ద నరసయ్య మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బొల్లారం రవి, వెంకటేష్, బొల్లారం శ్రీనివాస్, బొల్లారం నరసయ్య, బొల్లారం శ్రీహరి పాల్గొన్నారు.



## పిఆర్‌టియు టిఎస్ జిల్లా కార్యవర్గ ఎన్నిక

*పెన్‌పహాడ్,6అక్టోబర్,ప్రభాతవార్త:*



పిఆర్‌టియు టిఎస్ సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఉపాద్యాయులకు పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు నంద్యాల వినోద్ ,ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు ఈ కార్యవర్గంలో మండలంలో ఎన్నికైన ఉపాద్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపి మాట్లాడారు.అభిమానంతో జిల్లా అసోసియేట్ పదవి,ఇతర పదవులు ఇచ్చి సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగల నరేష్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులుగా పెన్‌పహాడ్ మండల ఉపాద్యాయులు అల్లాడి సత్యనారాయణ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా సంద సైదిరెడ్డి ,వీరబోయిన నాగయ్య, వేమూరి జానకిరాం,ఎడవెల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా బొజ్జా శోభనబాబు,పిన్నని నవీన్‌కుమార్,జిల్లా మహిళా కార్యదర్శిగా మేడారపు శైలజ ఎన్నికయ్యారు.

## శ్రీ వైష్ణవి ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్యుటోరియల్ నిర్వాహకులు కూరెళ్ళ కల్పనా నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేశ్వరం మల్లిఖార్జున్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుని అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.వారిని తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, తుంగతుర్తి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, బత్తుల విద్యాసాగర్,రేసు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్ వస్తున్న విమర్శలు అర్ధరహితం

*నూతనకల్,6అక్టోబర్,ప్రభాతవార్త:*



తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ వస్తున్న విమర్శలు అర్థరహితమని మండల కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్‌కుమార్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే దళితుడు కావడంతోనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే గెలిచినప్పటినుండి ఇప్పటివరకు అందరినీ కలుపుకుంటూపోతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరుగు మల్లేష్,నాగరాజు, వెంకటేష్ ,ప్రశాంత్,వేణు,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ, పట్టణ, మండల, యువజన ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన దాతలు ఆకుతోట లక్ష్మినారాయణ, జూలూరు శంకర్, తదితరులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నీల లక్ష్మయ్య, రాచమల్ల నర్సింహా, బూర్గు కుమార్, పట్టణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచెపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దీన్ దయాళ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



దీన్ దయాళ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్.బి.నగర్‌కు చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త కనుకుర్తి నవీన్ కుమార్ అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న దృష్ట్యా వారిని కలిసి పరామర్శించి రూ.20వేలు సహాయం అందించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు, దీన్ దయాల్ జీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉడుత భాస్కర్, ఎరుపుల శివ, ప్రధాన కార్యదర్శి గాయపాక పృధ్విరాజ్, బీజేపీ నాయకులు యాట వెంకటేష్, దీన్ దయాళ్ జి ఫౌండేషన్ సభ్యులు అల్లే భాస్కర్, మేడబోయిన ప్రభాకర్, తుమ్మల నగేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణ వాసికి వైద్యరత్న అవార్డు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భువనగిరి పట్టణానికి చెందిన ఆర్కే హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ చావా రాజకుమార్ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వైద్యరత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డులు ఆదివారం తిరుపతిలో నిర్వహించిన ఎనిమిదవ సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ నందు డాక్టర్ రాజ్‌కుమార్‌కు వైద్యరత్న అవార్డును బహుకరించారు. గత పది సంవత్సరాలుగా మారుమూల గ్రామాలలో పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్రం తరుపు నుండి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, శ్రేయోభిలాషులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా పదవ తరగతి స్నేహితులు

**-రూ.67వేల ఆర్థిక సహాయం**

**-స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు**

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



1990-1991 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు యాదగిరిగుట్టలో స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలు అరుణ భర్త దశరథ అనారోగ్యంతో మరణించాడు. ఈ సందర్భంగా పదవ తరగతి స్నేహితులు ఆ కుటుంబాన్ని కలిసి సంతాపాన్ని తెలియజేసి రూ.67వేలు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల లక్ష్మారెడ్డి, గడ్డమీది మాధవులు, దీకొండ వెంకటేష్, కీసరి కిషన్, గుండ్లపల్లి నరసింహ, కర్రె మల్లేష్, శిఖ బాలరాజు, సత్యనారాయణ(టీచర్) ఎక్కలదేవి భాస్కర్, బిలేద ప్రవీణ్, మూడ సరసింహ, బబ్బూరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మండల సౌండ్, లైటింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ (ప్రభాతవార్త):



మండలం సౌండ్స్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులుగా మిర్యాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా తోట శేఖర్, ఉపాధ్యక్షుడిగా ఎక్కలదేవి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఏటెల్లి రాజు, కార్యదర్శిగా వీర్లపల్లి మల్లికార్జున్, కోశాధికారిగా భీమగాని ప్రసాద్, సలహాదారులుగా రవ్వ శివను ఎన్నుకోవడం జరిగింది.

## మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధుసూదన్‌ను ఘనంగా సన్మానం

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఇటీవల నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక పాలకేంద్రం ఆవరణంలో మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ మల్లెల శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం, పత్తి వెంకటేష్, మొరిగాడి మల్లేష్, చిమ్మి శివమల్లు, ఎమ్మె భాస్కర్, దయ్యాల సంపత్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి ద్వారం ప్రధాన బహుకరణ

గుండాల (ప్రభాతవార్త):



మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని దాతలు సహకారంతో శ్రీ వేణుగోపాల స్వామి విరాళాలు అందించారు. వేణుగోపాల స్వామి గుడికి ముత్యం శోభ-గోపాల్ దంపతులు అల్యూమినియం ద్వారాం బహుకరణ చేశారు. భక్తులకకు ఇబ్బంది కలగకుండా అల్యూమినియంతో ద్వారం అందించిన దాత గోపాల్‌ను కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి సరబోజు వెంకటేశ్వర చారి, తెలంగాణ రాష్ట్ర బీజినెస్ సభ్యత్వ నెంబర్ పడకంటి జంగచారి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కట్టిన శ్రీరామ్‌సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల వల్లనే ఆలేరుకు గోదావరి జలాలు

**-యూత్ కాంగ్రెస్ రాజాపేటద అధ్యక్షులు ఇంజ నరేష్**

రాజాపేట, అక్టోబర్ 6 (ప్రభాతవార్త :




కాంగ్రెస్ పార్టీగ హయంలో కట్టిన ప్రాజెక్టుల వల్లనే ఆలేరు నియోజకవర్గానికి గోదావరి నీళ్లు వస్తున్నాయిన యూత్ కాంగ్రెస్ రాజాపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గోదావరి జలాలు పొట్టి మరివాగు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు ఒక కళ అని, కేసీఆర్ హయంలో తాగునీరుకు, సాగునీరుకు ఏనాడు నోచుకోలేదని, కాంగ్రెస్ హయంలో ఆలేరు నియోజవకర్గం శ్రీరామ్‌సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుండి గంధమల్లకు తపాస్‌పల్లి ప్రాజెక్ట్‌కు గోదావరి జలాలు వస్తున్నాయని యాదగిరిగుట్ట, రాజాపేట, ఆలేరు మండలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలం సస్యశ్యామలం అవుతున్నాయని, ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రమ ఫలితంగానే ఆలేరు నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు వస్తున్నాయని కుంటలు, చెరువులు గోదావరి జలాలతో కళకళలాడుతున్నాయన్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇంజ నరేష్ అన్నారు. కావాలనే బూడిద భిక్షమయ్యగౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నెమల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్, ఓబీసీ అధ్యక్షులు బొంతు సుధాకర్, కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, బైర పాండు, యూత్ కాంగ్రెస్ కాల్వపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఇంజ రాజు, శాగ నవీన్, ఇంజ చింటు, ఇంజ బబ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారి దర్శనం

**-అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు**

రాజాపేట, అక్టోబర్ 6, (ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ కూడలి సమీపంలో కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రేగు సిద్దులు,అనిత దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలో పలుచోట్ల నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి విశేష పూజలు జరిగాయి.



## ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసిన అడిషనల్ డిఆర్‌డిఓ

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 14వ సామాజిక తనిఖీలో భాగంగా మోతిరాం తండా ఫీల్డ్ అసిసెనంట్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు. 14 సామాజిక తనిఖీలు భాగంగా ఈసీకి రూ.1414, టీఏలకు రూ.13,636, పంచాయతీ కార ్యదర్శులకు రూ.1 ,17 ,600, కం ప్యూటర్ రూ.7 ,483, ఫీల్డ్ అ సిసె ్టంట్లకు రూ.1,29,394 రికవరీకి ఆదేశించినట్లు తె లిపారు. ఈ కార ్యక్ర మంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ లింగంపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు

## - ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గమ్మ దేవి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శ్రీలలితా త్రిపురసుందరీదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చా రు. ఉదయం నుంచి మహిళ భక్తులచే కుంకుమ పూజ, విశేష హారతులు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు అమ్మవారి స్వరూపం గురించి భక్తులకు తెలియజేస్తూ పక్షం తిథులను అవతరించి పంచదాశాక్షరి మంత్రానికి అధిష్టాన దేవతగా కాలచక్రాన్ని నియంత్రించే శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారన్నారు. అష్ట దిక్పాలకులను, నవగ్రహాలను శక్తి సమన్వితం చేసే ఉపాసన కలగజేయడమే దేవీ అలంకరణలోని అమ్మవారిని దర్శిస్తే ఆత్మశక్తి కలుగుతుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి గీతాలు, గుడిసేవ, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ లక్ష్మిపార్వతి దంపతులు, కోటా రాము, శంభులింగం, జనమంచి శ్రీనివాసశర్మ, కళ్యాణి, బోనాల శ్రీనివాస్, చంద్రకళ, మాశెట్టి కృష్ణయ్య, బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకారంతో పూజలు అందుకున్న దుర్గాదేవి

మేళ్లచెరువు అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కోదండ రామాలయంలో ఆదివారం దసరా నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకారంతో శ్రీదుర్గాదేవి అమ్మవారు విశేష పూజలం దుకున్నారు. సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా అట్ల బతుకమ్మ ఉత్సవ సంబరాలు

మేళ్లచెరువు అక్టోబర్ 6 (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, శ్రీనగర్ కాలనీలో, ప్రియానగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, ప్రియానగర్ కాలనీలో, అన్ని గ్రామాల్లో ఆదివారం అట్ల బతుకమ్మ ఉత్సవ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. బతుకమ్మ తల్లికి బియ్యం పిండితో చేసిన అట్లు నైవేద్య ప్రసాదమును ఆరగింపు చేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. తదుపరి స్థానిక చెరువుల్లో శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు

నేరేడుచర్ల అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీలలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళలు దర్శించుకున్నారు. జాన్ పహాడ్ ఎస్‌బిఐ మేనేజర్ జగన్మోహన్ గంగాభవాని దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.



# రైతు రుణమాఫీ, రైతుబంధు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

నేరేడుచర్ల అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు జరిపి రైతుబంధు నగదును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అరిబండి భవన్‌లో జరిగిన సిపిఎం పట్టణ శాఖల మహాసభలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణరైతాంగం, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు జరపాలన్నారు. రాష్ట్రంలో ప్రజలకు రేషన్ కార్డు లేక 10 సంవత్సరాలు అవుతుందని వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ప్రజా సమస్యలపై రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ మహాసభకు కుంకు తిరుపతయ్య అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, 1వ శాఖ కార్యదర్శి ఎస్‌కె.ఆసిఫ్, 2వ శాఖ కార్యదర్శి ఎల్ల సైదులు, అనెగంటి మీనయ్య, ఎం.రుద్రమ్మ, నీలా రామ్మూర్తి, సంపత్, సట్టు శ్రీను, యేసు, శ్రీనివాసరావు,శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటినా మరువని తెలంగాణ సాంప్రదాయం

నేరేడుచర్ల అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

దేశాలు, ఖండాల ఎల్లలు దాటినా మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెపుతున్నారు. అమెరికాలో స్థిరపడ్డ నేరేడుచర్లకు చెందిన పలువురు మహిళలు కాలిఫోర్నియాలోని సాన్ రావన్‌లో, దొంతిరెడ్డి కవిత, అలుగుబెల్లి నీహారిక, కొణతం విజయలక్ష్మి, కన్మతరెడ్డి సౌజన్య, మాధవి, సాహితి,సింధు, శైలజ, మనోజ్ఞ, దీప్తి, అధిరలు సంప్రదాయ సిద్దంగా అందంగా ఆకర్షణీయంగా రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఒకచోట చేర్చి వాటి చుట్టు లయబద్ధంగా ఆడుతూ పాటలు పాడుతూ నృత్యాలు భక్తి శ్రద్ధలతో సంబరాలు జరుపుకొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబజేశారు.



# హుజూర్ నగర్ వార్త

## 17వ వార్డులో అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 6 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని 17వ వార్డు పాత బస్తీ యాదవ బజార్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన విగ్రహం మండపం వద్ద అన్నదానకార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ 202 బూత్ ఇంఛార్జ్ బెల్లంకొండ వెంకటనారాయణ ప్రారంభించి మాట్లాడుతూ అమ్మ వారి దయతో ప్రజలందరు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీను, సాయి, పవన్, ప్రసాద్, వెంకటనారాయణ, మహిళ భక్తులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

చింతలపాలెం అక్టోబర్ 6 (ప్రభాతవార్త)



అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిజి 29టి 2489 నెంబర్ గల లారీని ఎస్ఐ అంతిరెడ్డి ఆదివారం పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం వద్ద తెల్లవారుజామున వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఇసుక లారీ పట్టుబడటంతో డ్రైవర్‌ను అనుమతి పత్రాలు అడిగామన్నారు. ఇసుకకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అట్టి లారీపై డ్రైవర్ బడావత్ ఉపేందర్‌పై కేసు నమోదు చేసి లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. అదేవిధంగా అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

చింతలపాలెం అక్టోబర్ 6 (ప్రభాతవార్త)

ప్రభుత్వ వైద్య సేవలు గ్రామాల్లో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ సచిన్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ముత్యాలమ్మ బజారు నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముత్యాలమ్మ బజార్ ప్రాంతంలో వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం రావడంతో వెంటనే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి అక్కడ ఉన్నటువంటి వారికి ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు, సూచనలు చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా పంచాయితీ సిబ్బందితో పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనిఎడల వ్యాధులు ప్రబలుతాయన్నారు. వేడి పదార్థాలను తినాలని, కలుషిత పదార్థాలు తినకూడదని సూచించారు. ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని పంచాయితీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో వినోద్, సూపర్‌వైజర్ కుమారి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

తిరుమలగిరి 06 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని తొండ గ్రామ పరిసర ప్రాంతంలో సుమారు 20 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాష్ట్రంలో మంజూరైన 19 స్కూళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఒక స్కూల్‌కు మంజూరు కావడానికి కృషి చేసిన మందుల సామెల్, మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ వల్ల ఈ ప్రాంత పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు ఏర్పడ్డాయని కొనియాడారు. ఈ స్కూల్ ద్వారా కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం హర్షనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## గ్రూప్ I నోటిఫికేషన్‌పై ఉన్న కేసుల పరిష్కారం తరువాతనే మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి

**-ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్ కుమార్**

మోత్కూర్ ప్రభాతవార్త:

గ్రూప్ వన్ నోటిఫికేషన్ పైన కోర్టులో ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రంలో 14 తప్పుల కేసు, ప్రిలిమ్స్‌లో అర్హత మీద ఉన్న జీఓ 29పైన ఉన్న కేసు, పాత నోటిఫికేషన్‌కే కొత్తగా 60 పోస్టులు కలిపిన కేసు, నోటిఫికేషన్‌లో స్థానికత అనే ఆప్షన్‌ను తీసివేయడం వంటి కేసులు ఉన్నందువల్ల ఈ కేసుల పరిష్కారం తరువాతనే మెయిన్స్ పరీక్షను నిర్వహించాలని మర్రి అనిల్ కుమార్ టీజీపీఎస్‌సిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిఓ 29 ప్రకారం ఓపెన్ కోటా పోస్టులకు కేవలం ఓపెన్ కేటగిరి(ఓసీ) అభ్యర్థులనే ఎంపిక చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. అనేక కేసులు కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగకుండా మెయిన్స్ పరీక్షలను నిర్వహణ వల్ల ఒకవేళ కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వస్తే మళ్లీ పరీక్షలు రాయాల్సి వస్తుందని, కాబట్టి తీర్పులు వచ్చే వరకు నిర్వహించకూడదని విజ్ఞప్తి చేశారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మందుల సామేలుపై అదే పనిగా అనవసరమైన ఆరోపణలను మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు బందెల రవి ఖండించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. దళిత ఎమ్మెల్యేను చూసి ఓర్వలేక కొంతమంది అగ్రకుల నాయకులు చెబుతున్నటువంటి మాటలు విని అగ్రకుల నాయకత్వం కింద పనిచేసేశారు దళిత ఎమ్మెల్యేపై, ఆయన కుమారులపైన అసత్యమైన ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

## విజయదుర్గ ఆలయంలో 5వ రోజు బతుకమ్మ వేడుకలు

నేరేడుచర్ల అక్టోబర్ 6 ప్రభాతవార్త

తెలంగాణ మహిళలకే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ వేడుకలు 5వరోజుకు చేరుకున్నాయి. స్థానిక విజయదుర్గ ఆలయానికి మహిళలు బతుకమ్మలతో తరలివచ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మహిళలు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడి పాడారు. వేడుకల అనంతరం వాయినాలు పంపిణీ చేసుకొని చెంతనే ఉన్న సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆర్. 3 కాలువలో నిమజ్జనం చేశారు.



## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని చౌళ్లరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు రమేష్, నర్సయ్య, చంద్రయ్య, రఫీ, మల్లారెడ్డి, మల్లయ్యలను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

## సమాచార హక్కు చట్ట ఆక్టీవిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా బీసుభాషాగౌడ్

మోత్కూర్ ప్రభాతవార్త:



సమాచార హక్కు చట్ట ఆక్టీవిస్ట్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామానికి బీసు భాషా గౌడ్ నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా భాషా గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ సమాచార చట్టాన్ని ముందుండి పోరాటం చేసి వారికి అండగా నిలుస్తుందన్నారు. త్వరలో జిల్లాలో అన్ని మండలాలలో కమిటీలను నియమించినున్నట్లు తెలిపారు. ఈ సమాచారచట్టంలో పని చేయాలనే వారు 9885967619 సంప్రదించాలని కోరారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గామాత సన్నిధిలో అన్నదానం

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ భవన్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మొగులపల్లి సోమయ్య, సోమ వెంకన్న, బుస శ్రీనివాస్, గౌరు శ్రీనివాస్, గుండు ప్రసాద్, బుక్క విశ్వనాథం, సోమ లింగయ్య, బుక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన గాదరి కిషోర్

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పాత గ్రామంలో శ్రీ దుర్గాదేవి కమిటీ ఏర్పాటు చేసిన దుర్గాదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, నరోత్తంరెడ్డి, కందుకూరి బాబు, రాంమూర్తి గౌడ్, దయ యాదవ్, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డులో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలోని ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య సెల్ మండల శాఖ అధ్యక్షుడు రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తొండ గ్రామంలో అండర్ పాస్ కోసం కృషి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త

మండలంలోని తొండ గ్రామంలో వలిగొండ-తొర్రూర్ హైవేపై అండర్ పాస్ ఏర్పాటుకు హైదరాబాద్ సెంట్రల్ బిజెపి అధ్యక్షుడు నెమురుగొమ్ముల గౌతమ్‌రావు కృషి చేస్తున్నారని తొండ గ్రామ ప్రజలు తెలిపారు. ఆదివారం తొండ గ్రామంలో అండర్ పాస్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని గౌతమ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అండర్ పాస్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఈ నెల 9వ తేదిన కలవడానికి గౌతమ్‌రావు అవకాశం కల్పించి కృషి చేస్తున్నందుకు తొండ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్‌రావు, గోపాల్‌రెడ్డి, రామారావు, కోటయ్య, సాయి, చంద్రమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-37 ఏళ్ల అపూర్వ కలయిక**

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పదో తరగతి పూర్తి చేసి ఆపై చదువుల కోసం వెళ్లి పై చదువులు చదివిన అనంతరం వారి వారి జీవన వృత్తులలో తలమునుకలైన స్నేహితులు 37 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్న అపూర్వ సంఘటన నర్సంపేటలో జరిగింది. వివరాల్లోకి వెళితే నర్సంపేటలోని ప్రైవేటు పాఠశాల అయిన వివేకవర్ధిని హైస్కూల్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు గుర్తు పట్టలేని పరిస్థితి ఏదురైంది. చిన్న నాటి మిత్రులు నేడు తండ్రులు, తాతలై కలుసుకొని ఒకరి అనుభవాలను మరొకరు చెప్పుకుంటూ ఆనందంతో పాటు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. 37 ఏళ్ల విరామం తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు పరిచయం



చేసుకుంటూ ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ గుండం రవికుమార్, సురేష్, కొలిపాక సౌజన్య, కవిత, కళ్యాణిలతో పాటు రమేష్, సుభో దన్‌రావు, గుండం కుమారస్వామి, రవీందర్‌రెడ్డి, రడం శ్రీనివాస్, గిరగాని శ్రీనివాస్, నాంపెల్లి శ్రీనివాస్, సృజన్‌కుమార్, బుస్స ప్రసాద్, కళ్యాణరాముడు, నల్లగొండ కోటి, మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**ఉదయ శ్రీ హైస్కూల్‌లో...:** 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ నిమ్మాని జగదీశ్వర్‌ను, శంకర్‌బాబులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు దామోదర్, నవీన్, శివ, రామ కృష్ణ, కళ్యాణి, మాధురి, లతలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి

**-నివాళ్లర్పించిన ఎమ్మెల్సీ కోదండరామ్**

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న 178వ వర్ధంతి వేడుకలను నర్సంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరామ్ పాఖాల రోడ్డులో ఉన్న ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం వ్యవస్థాపకులు పుల్లపు సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బొంత ఐలయ్య, ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా ఇంచార్జి ఓర్సు సారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌కు సన్మానం

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను మండలంలోని గిర్నిబావిలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బొనగారి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బరువు బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ కోదండరామ్ మొదటి సారిగా నర్సంపేటకు వస్తున్న సందర్భంగా గిర్నిబావిలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బందెల సదానందం, పొరపాటి రఘోత్తమ్‌రెడ్డి, అనుముల రమ, డోకుల రమ, దేశినేని సునిత, తోటకూరి లావణ్య, కోరె లక్ష్మి, సంధ్య, సద్ది ఐల్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## కోదండరామ్‌కు పలు సంఘాల నాయకుల వినతులు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



టిజెఎస్ రాష్ట్రధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరామ్ నర్సంపేటకు వచ్చిన సందర్భంగా పలు సంఘాల నాయకులు సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన భోదన రుసుము వెంటనే ఇప్పించేందుకు కృషి చేయాలని వినతిపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు జీజుల సాగర్, రామ్మూర్తి,మాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జి సోల్తి సారయ్య ఆధ్వర్యంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు కుల గణన చేపట్టాలని బీసీ జనాభా దామాషా ప్రకారం 50 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషంలతో పాటు డా.గోపాల్, డా.జయుడులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఏబీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో కోదండరామ్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.

## పదో వార్డులో దుర్గామాతకు పూజలు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పట్టణంలోని పదో వార్డు పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు నాల్గవ రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు లలితత్రిపూర సుందరీదేవి అవతారంలో ఉండగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వేద పండితులు నిశాంత్‌శర్మ, నాగిశెట్టి ప్రణిత ప్రవీణ్, తాళ్లపల్లి కళ్యాణి, యాదమ్మ, కవిత, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## దాతలు అందించిన సహకారం నిరుపయోగం

చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జీవితంలో చివరి మజిలీ అయినటువంటి వైకుంఠదామాలకు మృతదేహాలను తీసుకెళ్లడంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు దాతలు అందించిన సహకారం మండలంలోని జల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉండిపోయింది. అంత్యక్రియల వేల గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చారు. గరిగే నాగయ్య జ్ఞాపకార్థం అతని మనుమడు గ్రామం మాజీ సర్పంచ్ గరిగే సతీష్ అలాగే మెరుగు మల్లేష్ జ్ఞాపకార్థం అతని కుమారుడు మెరుగు బాబులు వాహనాన్ని కొనుగోలు చేసి గ్రామపంచాయతీకి అందించారు.

**-ఏడాదిగా నిరుపయోగం...:** కాగా ఇట్టి స్వర్గ రథ వాహనం ఏడాది కాలంగా మూలన పడి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తొలుత ఈ వాహనం గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఇలాంటి వాహనం స్థానిక రైతు వేదిక వద్ద నిరుపయోగంగానే ఉంటుందన్నారు. తాత్కలిక మరమ్మత్తులు చేయించలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు ఇతర గ్రామాల నుండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీ నిర్వాకం మూలానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ గాని ప్రజా ప్రతినిధులు గాని స్పందించి వాహనం తిరిగే ఉపయోగంలోకి వచ్చేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహ్మదాపురం కాకతీయ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహ్మదాపురం కాకతీయ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా నేదూరి రాజశేఖర్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షునిగా జనగాం మహేష్, ప్రధాన కార్యదర్శిగా నేదూరు రాజేశ్వర్‌రావు, కోశాధికారిగా మైదం దయాకర్, సహాయ కార్యదర్శిగా కానుగుల స్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్పించే విధంగా చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీలలితా త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు

ఖానాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీలలితాత్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక ఆలంకరణలో ఆచార్యులు పర్వతపు శివశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా



మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు శరన్నరవాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..

**శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం దత్తాత్రేయ ఆలయంలో నిర్వహించిన చండి యాగంలో శ్రీనుబాబు పాల్గొన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు గ్రామ ప్రజలతో కలిసి చండియాగం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ప్రకటించారు.

# అంబరాన్నంటిన మహా కుంభాభిషేకం





## - మహిళల కలశాలతో కిక్కిరిసిన శ్రీవిజయదుర్గాలయం

*నేరేడుచర్ల అక్టోబర్ 6 ప్రభాతవార్త*

దేవీ శరన్నవరా త్రి మహోత్సవాలు, 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో మహా కుంభాభిషేకం ఉత్సవం అంబరాన్నంటింది. స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పసుపు, పూలు, మామిడి ఆకులతో సాంప్రదాయ సిద్దంగా అలంకరించిన కలశాలను ఇంటి వద్ద నుండి ప్రధాన కూ డలి వద్ద గల సాయి సప్తగిరి వెజిటబుల్ మర్చంట్స్ వద్దకు చేరగా ఆలయ కమిటి ఆద్వర్యంలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో దుర్గామాత నినాదాలతో ఊరేగింపుగా శ్రీ విజయదుర్గ ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో మహిళల కలశాలను ఒకచోటకు చేర్చి ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల బృందం కలశాలకు కలశ స్థాపన, వేద పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ శిఖరం నుండి అమ్మవారికి మహా కుంభాభిషేకం చేశారు. కలశాల ఊరేగింపుతో వీధులు కోలాహలంగా, మహా కుంభాభిషేకంతో ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఆలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తి కావడం, నవరాత్రి మహోత్సవాల్లో కుంభాభిషేకం నిర్వహించడం ఆదివారం కావడంతో మహిళలు, పురుషులు అత్యధిక సంఖ్యలో మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరీదేవిగా అలంకరించారు. కావలసిన ఏర్పాట్లను మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్‌రావు, ఆలయ కమిటి సభ్యులు కర్రి వెంకట సూర్యనారాయణరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, కట్ట గణేష్, నారపురాజు రాము, ఆకారపు వెంకటేశ్వర్లు, యారవ సురేష్ తదితరులు పర్యవేక్షించారు.

# ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపులు



## బిటిరోడ్డు మోక్షం కలిగేనాపట్టించుకోనిఅధికారులు

*మోతె,6అక్టోబర్,ప్రభాతవార్త:*

మండలంలోని కరక్కాయల గూడెం నుంచి అన్నారిగూడెం మధ్య సుమారుగా 25 ఏళ్ల కిందట రెండు కిలోమీటర్ల పొడవున కంకరతో మట్టి రోడ్డు నిర్మించారు. నేటి వరకు ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.గతంలోని రహదారిపై ఖమ్మం ,సూర్యాపేట డిపోల బస్సులు రోజుకు మూడుసార్లు రాకపోకలు సాగించేవి.నేడు ద్విచక్రవాహనం వెళ్లలేఇన దయనీయ స్థితిలో రహదారి ఉంది.వర్షం వచ్చిందంటే చాలు అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది.రహదారిపై ఏర్పడ్డ గుంతల్లో నీరు నిలిచి చెరువును తలపించేలా కనిపిస్తోందని స్థానికులు వాపోతున్నారు.రహదారి సమీపరైతులు వర్షాకాలం వచ్చిందంటే వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు వాహనాలు ఉపయోగించాలంటే భయపడి పోతున్నారు.అధికారులు పాలకులుగానీ దృష్టి సారించి బిటీ రోడ్డుగా మార్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

### ప్రయాణికులకు వణుకే:

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ రోడ్డుపై ద్విచక్రవాహనాలు నృత్యాలు చేస్తూ ప్రమాదాలబారిన పడుతున్నాయని ప్రజలు వణికిపోతున్నారు.దీంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు.గ్రామంనుంచి ప్రజలు తరచూ వాణిజ్య అవసరాలకు ఆసుపత్రులకు నిత్యం ఈ రహదారినుంచే ఖమ్మంకు రాకపోకలు సాగిస్తుంటారు.న గర్భిణీ స్త్రీలను,అనారోగ్యంపాలైన రోగులను తీసుకెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దు స్థితి ఏర్ప డిందని ఆవేధన వ్యక్తం చేస్తు న్నారు.రెండు కిలో మీటర్ల బిటి రోడ్డు నిర్మిస్తే ప్రయాణం సుల భమ డంతోపాటు అత్యవసర సమయంలో ఎలాంటి ప్రాణహాని తలెత్తదు.ఏళ్లుగా అధికా రులు చోద్యం చూదస్తున్నాం తప్ప ప్రజల సమస్యలపై దృష్టి సారిం చడంలేదనే ఆరోపణలు బహిరంగ ంగానే వినిపిస్తున్నాయి.దీని ఫలి తంగా వారు చుట్టూ తిరిగి 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.బిటిరోడ్డు నిర్మించి రహదారి సమస్యను తీర్చాలంటున్నారు.

### సంవత్సరాల నిరీక్షణ:

#### ..ఏలేటి అంజయ్య,కరక్కాయలగూడెం గ్రామం

సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నాం.మట్టిరోడ్డుతో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నాం.ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.రోడ్డుమీద ఉన్న గుంతల కారణంగా ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి.వ్యవసాయ పనిముట్లు ,మందులు తీసుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.అధికారులు స్పందించి బిటిరోడ్డును నిర్మించాలి.

దూరాభారం తగ్గుతుంది:

#### ..రెడ్డిమల్ల రామనర్సు,గ్రామం అన్నారిగూడెం

మండల కేంద్రానికి వెళ్ళేందుకు దూరభారం తగ్గుతుందని మట్టి రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని అధికారులకు ఎన్నోమార్లు విన్నవించాం.ఈ రోడ్డు నుండి రైతులు పొలాలవద్దకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ఇప్పటికైనా అధికారులు స్పందించి బిటిరోడ్డు నిర్మించాలని కోరుతున్నాం.

# సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు...!

## - ఏకంగా రూ.100కు చేరువలో..!!

*ప్రభాతవార్త - నల్లగొండ:*



అకాల వర్షాల వలన మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయల ధరలు పెరగడంతో జనాలు ఒక ్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయలు కొనేందుకు ధైర్యం రాక ఉట్టి చేతులతో ఇంటి దారి పడుతున్నారు. దరలు ఎప్పుడు తగ్గుతాయా ? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తొంది. ఈ క్రమంలో కూరగాయల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమాట రూ.100పలుకుతుంది. గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా, ఇప్పుడు రూ.80కి చేరింది. టమాట గత వారం కేజీ రూ.50 నుంచి రూ.60మధ్యలో ఉండగా కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి రూ.90మధ్య పలుకుతుంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి భాగంగా 4వ రోజు సందర్భంగా శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అల ంకరణలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం సాయంత్రం కుం కువార్చన నిర్వ హించారు. కుంకు మార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, కాలనీవాసులు, గ్రామప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

## -ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా 23 మంది లబ్ధిదారులకు యాదగిరి గుట్టలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్, మాజీ జెడ్పీటీసీ గంగాపురం మల్లేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

